ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 28, జనవరి 2026 16 పేజీలు



ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల అధికారులు మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్, 16న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక ఉండనున్నట్లు ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే పలు రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపిక విషయంలో ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకునే విషయంలో నిమగ్నమై ఉన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందనే ముందస్తు సమాచారంతోనే పలు మున్సిపాలిటీలలో అధికార పార్టీకి చెందిన మంత్రులు, నాయకులు కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి ఉన్నారు. మంగళవారం ఎన్నికల కమిషన్ ప్రకటన వెలువడిన వెంటనే కోడ్ అమల్లోకి రావడం జరిగింది . దీంతో ఆయా మున్సిపాలిటీలలో రాజకీయం వేడెక్కినట్లు అయింది.

# మోగిన ఎన్నికల.. నగారా



నేటి నుండి నామినేషన్లు దాఖలు ప్రారంభం

వచ్చేనెల 11న పోలింగ్ 13న ఫలితాలు

16న చైర్మన్ వైస్ చైర్మన్‌ల ఎన్నిక

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్‌లో ఎన్నికలు

2వ పేజీలో...



ప్రభుత్వ భూమిలో 60 అడుగుల రోడ్డును నిర్మించిన రియల్ వ్యాపారులు

2వ పేజీలో...

# ప్రభుత్వ భూమిలో.. జగన్నాటకం!

కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ !!

ముగ్గురు మంత్రుల ఇలాఖాలో భూదందా

రూ.8నుండి 10 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమణ

దర్జాగా 60 అడుగుల రోడ్డు నిర్మాణం..

శ్రీనిధి రియల్ ఎస్టేట్ పై రెరాకు, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన రైతు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :
తెలంగాణ క్యాబినెట్‌లో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్నది.... ఖమ్మం జిల్లాకు చెందినే మంత్రులే... ఒకరు డిప్యూటీ సీఎం,ఆర్థిక మంత్రి కాగా మరొకరు అత్యంత కీలకమైన రెవిన్యూ శాఖకు అధిపతిగా ఉండగా మరొకరు ఖర్షకుల ప్రయోజనాలు నెరవేర్చే శాఖకు బాద్యులుగా ఉన్నారు.ఐతే ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది..కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను లాగేసుకుంటే ఏమౌతుందోననే కూసింత భయమైనా కబ్జాదారుల్లో లేదంటే

**అటు నుంచి వెళ్ళవద్దని చెప్పాం : శ్వేతా, రఘునాథపాలెం,, తహసీల్దార్**

కోయచిలక రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 192 లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన విషయంపై వచ్చిన ఫిర్యాదు మేరకు తాము విచారణ జరుపుతున్నాం. సదరు భూమి నుండి సదరు భూమి నుండి వెంచర్ సంబంధించిన వ్యక్తులు గాని వారి వాహనాలు కానీ వెళ్ళవద్దని ఆదేశించాం. సదరు యజమానులు వచ్చి గతంలో ఉన్న కాళిబాటనే తామ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారని అయినా రియల్ వెంచర్ యజమానులకు ప్రభుత్వ భూమిని వాడవద్దని చెప్పాం. పూర్తి విచారణ జరిపాక తగిన చర్యలు తీసుకుంటాం



2వ పేజీలో...

# పేదల సంక్షేమమే లక్ష్యం

మధిరలో విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2047 విజన్‌తో త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలి..

గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి

మధిర జనవరి 27 ప్రభాతవార్త
రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం

## విద్య“తో వికసించాల్సిన విద్యార్థులే..గాడి తప్పుతున్నారా...?

మైనార్టీ గురుకులంలో ర్యాగింగ్ భూతం..!

కింది తరగతి విద్యార్థిపై “పై తరగతి“ విద్యార్థులు అర్ధరాత్రి డాడి

ఇంచార్జి లెక్చరర్ విధుల్లో ఉండగానే జరిగిన ఘటన..!

బాధిత విద్యార్థి తల్లిదండ్రులు హాస్టల్ ముందు ఆందోళన..




13వ పేజీలో...

## మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

**(మొదటి పేజీ తరువాయి..)**

**ఖమ్మంలో 5, భద్రాద్రి కొత్తగూడెంలో 3 చోట్ల ఎన్నికలు....**

ఖమ్మం జిల్లాలో ఏదులాపురం, వైరా, సత్తుపల్లి, మధిర, కల్లూరు మున్సిపాలిటీలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్ ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి.. ఆయా మున్సిపాలిటీలలో నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలకు అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. కాగా ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఐదు జిల్లాల పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపున కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, బిజెపి, మాస్ లైన్, న్యూ డెమోక్రసీ లాంటి పార్టీలు వారి బల బలాలను బట్టి ఆయా మున్సిపాలిటీలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పలు పార్టీలు కలిసి పోటీ చేసేందుకు ప్రాథమికంగా చర్చలు జరిపి ఉన్నారు . నామినేషన్ల గడువుకు ఈనెల 30వ తారీకు వరకు గడువు ఉండటం వలన ఈ రెండు రోజుల్లోనే పార్టీల మధ్య పొత్తుల విషయం తేడాల్సి ఉంది.

**ఎన్నికలకు సర్వం సిద్ధం**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలకు ఒక కార్పొరేషన్ కు ఎన్నికలు జరగనున్నాయి.

ఖమ్మం జిల్లాలోని ఏదులాపురంలో గల 32 వార్డులు, కల్లూరులో 20, మధిర లో 22, సత్తుపల్లిలో 23, వైరాలో 20 వార్డులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులు, ఇల్లందు మున్సిపాలిటీలో 24 వార్డులకు కొత్తగూడెం కార్పొరేషన్ లో 66 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీలలోని వార్డులకు రిజర్వేషన్లను ప్రక్రియను అధికారులు గతంలోనే పూర్తి చేయడం జరిగింది. పోలింగ్ బూత్ ల ఏర్పాటు, ఎన్నికల అధికారులకు శిక్షణ తదితర కార్యక్రమాలు అన్నింటిని అధికారులు పూర్తి చేశారు. అదేవిధంగా వార్డుల రిజర్వేషన్లు కూడా పూర్తి చేసి ఉండటంతో పలు రాజకీయ పార్టీలకు చెందిన ఆశావాహులు ఇప్పటికే ఆవార్డులలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు

---

## ప్రభుత్వ భూమిలో జగన్నాటకం..!

**(మొదటి పేజీ తరువాయి..)**

వారికి అండగా ఉన్నది ఎవరు ? వారికి భరోసా కల్పించే నేత ఎవరు? అనేది ప్రస్తుతం ఖమ్మం ప్రజల్లో చర్చనీయాంశమైన విషయం... రాజకీయ నాయకుల అండలా లేక అధికారులా వద్దనాలా? వీరెవరూ కాకుంటే డబ్బుతో ఏమైనా చేయవచ్చుననే అహంకారమా? అవి ఏమిటో తేల్చాల్సిన వారు ఎవరు అనేది ఈ రోజున ఖమ్మం ప్రజలు హాట్ టాఫిక్ గా చర్చించుకుంటున్న విషయం..అదేమిటో చూద్దాం.....

**'కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా....**

ఖమ్మం నగరానికి ఆనుకుని రఘునాధపాలెం మండలం ఉంది. ఈ మండలంలోని కోయచలక గ్రామ రెవిన్యూలో గల సర్వేనెంబర్ 192లో 2 ఎకరాలు సుమారు రూ. 8 నుండి 10 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని శ్రీనిధి ఎన్ క్లేవ్, శ్రీ శ్రీనిధి ధవలవర్స్ పేరుతో సుడా నుండి పొందిన అనుమతులకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి 60 అడుగుల రోడ్డును నిర్మించారు. రఘునాథపాలెం మండలం, కోయచలక గ్రామరెవిన్యూలో సర్వే నెంబర్ 174,175లలో యలమద్ది శ్రీనివాసరావు అనే వ్యక్తికి భూమి ఉన్నది. ఇతని భార్య, కుమారుడికి మంచుకొండ రెవిన్యూలోని సర్వే నెం357, 358, 359, 383, 364, 365, 366లలో భూమి ఉన్నది.. ఈ మొత్తం నెంబర్లలోని సుమారు 34 ఎకరాల భూములను శ్రీనిధి ఎన్ క్లేవ్ వారు శ్రీ నిధి డెవలపర్స్ పేరుతో డవలప్మెంట్‌కు తీసుకోని నక్షత్రటౌనిషిప్ పేరుతో రియల్ ఎస్టేట్ వెంచర్ల వేశారు. ఐతే ఇంత వరకు బాగానే ఉంది. వారు భూములను రైతుల నుండి కొనుగోలు చేశారని అని అనుకుంటే పప్పులో కాలు వేసినట్టే.. రైతుల నుండి డవలప్‌మెంట్ పేరుతో భూములను తీసుకొని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి ఏ విధంగా ఆక్రమించారో ఇక్కడ కబ్జా పర్వం ఎలా వెలుగులోకి వచ్చిందో. చూద్దాం

**'ఆక్రమణ ఇలా.....**

ఇల్లందు రోడ్డుకు ఆనుకొని కోయచలక రెవిన్యూలోగల 174,175 సర్వే నెంబర్లు ఉంటాయి.. ఈ నెంబర్లలో గల 6ఎకరాలు 20 కుంటల భూమిని శ్రీనిధి రియల్ ఎస్టేట్ సంస్థకు చెందిన వారు డవలప్‌మెంట్‌కు తీసుకొని వెంచర్ చేశారు. ఈ వెంచర్



ప్రధాన గేటు ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారిని ఉంది. ఈ వెంచర్‌కు టియల్పీ నెంబర్ కూడా పొందారు. ఈ నెంబర్లో ఇల్లందు రోడ్‌ను పేసింగ్‌గా చూసి టిఎల్‌పి నెంబర్ పొందారు. ఐతే మంచుకొండ రెవిన్యూలోని 357, 358, 359, 363, 384, 365, 366లోని సుమారు 33 ఎకరాల భూమిలో కూడా ఇదే సంస్థ మరో వెంచర్ ఏర్పాటు చేసింది.. ఐతే ఈ వెంచర్‌కు గాను టిఎల్‌పి నెంబర్‌ను కూడా పొందారు. ఈ వెంచర్‌కు ఉత్తరం వైపు ఉన్న మంచుకొండ గ్రామ సర్వేనెంబర్ లు 357,358,366 నెంబర్లకు సంబంధించిన హనుమాన్ నగర్1.2లకు చెందిన అప్రూవర్ రోడ్లను లింక్ రోడ్లుగా చూపుతూ టీఎల్ నెంబర్: 002008/జీపీ/00007/ఎస్‌యూడీఎల్/2025 పొంది వెంచర్ వేశారు.

**'ప్రజలను మోసం చేసే ఉద్దేశంతో...**

ఇక్కడే రియల్టర్లు వారికి ఉన్న తెలివి తేటలను ప్రదర్శించారు. ఇల్లందు రోడ్ పేసింగ్ చూపుతూ అనుమతులు పొందిన వెంచర్‌కు హనుమాన్ నగర్ 1,2 రోడ్లను పేసింగ్ చూపుతూ అనుమతులు తీసుకున్న వెంచర్ మధ్య వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది.. ఇది కూడా కోయచలక రెవిన్యూ పరిధిలోగల సర్వేనెంబర్ 192లో ఉన్నది... ఐతే రియల్టర్లు శ్రీనిధిసంస్థ అనుమతులు తీసుకున్న రెండు వెంచర్లకు మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమిలో సుమారు 2 ఎకరాల భూమిని ఆక్రమించి ఈ రెండు వెంచర్లను కలుపుతూ 60 అడుగుల రోడ్‌ను నిర్మించారు. ఇది ప్రస్తుత మార్కెట్లో సుమారు 8 కోట్లకు పైగానే ఉంటుంది... హనుమాన్‌నగర్ 1,2 అప్రూవర్ రోడ్లను చూపి అనుమతలు తీసుకున్న వెంచర్ ప్రధాన పేసింగ్ ఇల్లందు రోడ్ నుండి దాదాపు 2.5 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది.. ఇదే వెంచర్‌కు ఇల్లందు రోడ్ పేసింగ్ చూపుతూ అనుమతులు తీసుకున్న వెంచర్ నుండి ప్రభుత్వ భూమిలో వేసిన రోడ్ ద్వారా వెళ్లాలంటే అర కిలోమీటర్ దూరంకూడా ఉండదు...అనుమతులు ఒకలా తీసుకుని మరోలా ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో ఆ వెంచర్లలో గల ప్లాట్లను విక్రయించాలనే దేరుద్దేశంతో రియల్టర్లు ప్రభుత్వ భూమిని కాజేశారనే ఆరోపణలు వస్తున్నాయి..

**"శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం....**

ఖమ్మం నగరం హైదరాబాద్ నగరంతో సమా నంగా అభివృద్ధి చెందుతుంది...మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి పథకాలు వలన తెలంగాణలోని ప్రజలు ఖమ్మంలో నివాసం ఏర్పాటు చేసుకో వాలని కలలు కంటారు..దీని వలన ఇక్కడ భూములు ధరలు కూడా మహనగరానికి దీటుగా ఉంటాయి.. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఖమ్మంలో జరిగిన అభివృద్ధి తెలంగాణాలో మరెక్కడా జరిగి ఉండదని చెప్పడంలో అతిశయోక్తి లేదు.. కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి వరకు మున్సిపాలిటీగా ఉన్న ఖమ్మం కార్పొరేషన్‌గా అవతరించిన తరువాత గతంలో పనిచేసిన ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్‌కుమార్‌ల ప్రత్యేక కృషితో ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధి చెందింది. గడిచిన ఐదేండ్లలో ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి పథకాల నిర్మాణాల వలన నగర రూపు రేఖలు మారాయి. కార్పోరేట్ సంస్థలకు చెందిన షాపింగ్ మాల్స్, పలురకాలు దుకాణాలు, అనేక రకాల బ్రాండెడ్‌కు చెందిన ప్రత్యేక షాపులు ఇక్కడ వెలిశాయి. దీనికి సమాంతరంగా ప్రజల జీవన స్థితిగతుల్లో కూడా మార్పులు వచ్చాయి. వీటిన్నంటి కారణంగా ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. గతంలో ఉదహరణకు ఎకరం రూ.30 లక్షలు ఉన్న భూమి ఆ తరువాత కోట్ల రూపాయలను దాటింది... దీనివలన ఖమ్మంలో రియల్ ఎస్టేట్ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లోతోంది, ఇదే విధంగా ఖమ్మంలో భూదందాలు కూడా పెరిగాయి... ఇతరులకు చెందిన ప్లాట్లను, భూములను ఆక్రమించుకోవడం పెరిగింది.. ఇంతేకాకుండా ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం, ఫోర్జరీ సంతకాలతో భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, లాంటి ఘటనలు జిల్లాలో అనేకం చోటుచేసుకున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం కాస్త మందగించింది. ఐనప్పటికి రియల్ వ్యాపారం ఆగదాలు మాత్రం ఆగలేదు. వారి వెంచర్లకు ఆనుకొని ఉన్న వారి భూములను నయానో, భయానో చేసుకొని అక్రమించుకోవడం ఒక ఎత్తుయితే కోట్ల విలువైన ప్రభుత్వ భూమాలను తమ భూములుగా చెప్పుకుంటూ వాటిని ఆక్రమించుకొని కోట్ల రూపాయాల వ్యాపారం చేయడం ఇప్పుడు ఖమ్మంలో హాబీగా మారింది... అంగబలం, ఆర్థిక బలం. రాజకీయ అండదండలు ఉంటే చాలు తామేమి చేసినా అడిగేవారు ఉండరనే బరితెగింపు వల్లనే ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి....

**'జిల్లా అధికారులకు, రెరాకు ఫిర్యాదు చేసిన రైతు**

కోయచలక రెవెన్యూ పరిధిలోని 192లో గల సుమారు 2 ఎకరాలు ప్రభుత్వ భూమి దాదాపు 8 నుండి10 కోట్ల విలువ చేసే భూములను శ్రీనిధి వెంచర్‌కు చెందిన వ్యక్తులు ఆక్రమించి 80 అడుగుల రోడ్‌ను నిర్మాంచారని ఖమ్మంకు చెందిన రైతు టి.శ్రీనివాసరావు మూడు రోజుల క్రితం జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తెలంగాణ డైరెక్టర్ టౌన్, కంట్రీ ప్లానింగ్ హైదరాబాద్‌వారికి, తెలంగాణ రెరా చైర్మన్. జిల్లా కలెక్టర్‌కు, జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్‌కు, ఖమ్మం అర్బన్, డీటీసీపీ అధికారికి, రఘునాథపాలెం తహశీల్దార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

---

## పట్టణ అభివృద్ధి పేదల సంక్షేమం ప్రభుత్వం లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

పట్టణాభివృద్ధి తో త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీను సాధించే దిశగా పనిచేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం మధిరలో పర్యటించిన ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండేళ్ల కాలంలో పట్టణ ప్రాంతాల్లో రకరకాల ప్రణాళికలతో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మెప్మా ద్వారా మున్సిపాలిటీల్లో మహిళలకు 6వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం చూసి చూసి అలసిపోయిన వారం దరికీ కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1.03 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని అల్పా దాయ వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, వినియోగదారుల తరఫున విద్యుత్ శాఖకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని భ ట్టి విక్ర మార్క తెలిపారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామ న్నా రు. హైదరాబాద్ పట్టణంలోనే కాకుండా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశాం. ప్రపంచ స్థాయి విద్యను పేద బడుగు బలహీన వర్గాలకు అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం నగర రాజ్యాంగా అభివృద్ధి చెందుతుందన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున పెరుగుతున్నా యన్నా రు. భవిష్యత్తు తరాల సంక్షేమం ఆరోగ్యం పట్ల దృష్టి సారిస్తూ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని రూపొందించామన్నారు. హైదరా బాద్ బయట మున్సిపాలిటీల పరిధిలో అనేక క్లస్టర్లుగా విభజన చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించ చామన్నారు. రూరల్ అగ్రి రీజనల్ ఎకానమీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పి మున్సి పాలిటీల సమీపంలోని గ్రామాల్లో ఉపాధి, ఆదాయం పొందేలా చేయడమే ప్రభుత్వం లక్ష్యం గా ప్రతిపాదనలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఉత్పత్తులకు మున్సిపాలిటీల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధితోపాటు పట్టణాల అభివృద్ధికి పట్టణ పేదల సంక్షేమానికి చేస్తున్న కృషిని కొనసాగింపుగా భవిష్యత్తు లక్ష్యసాధనలో అమలు చేసే కార్యక్రమాలకు ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున ఎన్నికలు విజయ వంతం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ గెలుపుకుమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అం తా ఉమ్మడి కుటుం బంగా భావించి సమ న్వయంతో అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# మంచి అలవాట్లు..బంగారు భవిష్యత్తుకు మేలు

**పిల్లలపై అతిగారాభం అనర్థదాయకం.**

**నీతి కథలు పుస్తక పఠనం ప్రోత్సహించాలి.**

**గౌరవ భావనలు పెంపొందించాలి.**

**పిల్లలపై జాగ్రత్తతో పాటు..తల్లిదండ్రుల లోతైన శ్రద్ధ ఎంతో మేలు**



ఏన్కూరు,జనవరి 27, ప్రభాతవార్త :

పిల్లలు రేపటి తరానికి దిక్సూచికలు..అంతకుమించి బంగారు భవిష్యత్తుకు చిరు చిరు నడకల తడబడు అడుగుల రేపటి రూపానికి ప్రతీకలు చిన్నారులు..ఇక్కడ నుంచి జీవిత ప్రయాణంలో ప్రతీదీ నేర్చుకోవడంలో ఆసక్తులు..ఇ ష్ట ఇష్టాలు..పరిశీలన..అనుకరణ..నడత..నడవడిక తదితర అంశాలతో కూ డిన సమూలమైన భావనలు..చిగురులు తొడుగుతాయి.ఒడి ఒడిగా అడు గులేస్తాయి.బాల్యం అంటే..ఆకాశానికి నిచ్చెన లేసే మనస్సుల తీరం..అంత కుమించి లక్ష్యాల సముద్రం..వారిని భవిష్యత్తు వైపు నడిపించే తీరు..తెన్ను.. రేపటి వారి బావి జీవితానికి గొప్ప మేలు మలుపు అన్నది సుస్పష్టం జగద్వి తం.అంతకు మించి తల్లిదండ్రులు అందరికీ తెలిసిన నికార్సైన నిజం అన్నది నిర్వివాదాంశమని పెద్దల మాట.నేటి ఆధునిక జీవన విధానంలో ఉరుకుల.. పరుగుల పోటీ ప్రపంచంలో పిల్లల పెంపకం..చదువులు భవిష్యత్తు లాంటి ప్ర ధానమైన అంశాలలో తల్లిదండ్రుల దూరదృష్టి..లక్ష్యాల సాధన దిశగా నిర్మా ణాత్మకమైన సాధనతో పాటు శోధన అత్యంత అవశ్యకం.విజ్ఞానం.కీర్తియశస్సులు..మైత్రి బంధాలు..చేయూత దృక్పథం..సామాజిక అవగాహన..విశాల మైన భావనలు..దేశభక్తి..నవ సమాజంలో బతుకుచిత్రం..కలుపుగోలు విధానం.. పదుగురికి మేలు చేసే జీవన విధానం.చరిత్ర..సంస్కృతి..భాష నైపుణ్యాలు.. భిన్నత్వంలో ఏకత్వం మెరిసి విశ్వ జనీనమైన సౌభాతృత్వం..వసుదైక కుటు ంబ భావనల అంశాలు చూచాయిగా వివరిస్తే..విశదీకరిస్తే..ఎంతో మేలు చే స్తుందంటూ సామాజిక నిపుణులు..సూచనలు..పిల్లల పెంపకంలో గొప్ప దిశా నిర్దేశ కాలన్నది జగమెరిగిన సత్యమే కదా! కొంత సమయం..ఎక్కువ శ్రద్ధ.నేటి యాంత్రిక పరమైన జీవన విధానంలో పోటీ ప్రపంచపు సమాజ స్థితిగతు ల్లో బతుకు చిత్రపు సంసార సాగరంలో కష్టం పలకరిస్తే! కన్నీరు దరిచేరితే కూ డా జీవన ప్రయాణంలో పడిలేచిన ఉత్తుముగ తరంగమై లేవాల్సిందే.పోరాట పట్టిన కొనసాగించాల్సిందే కదా! సర్వ సాధారణంగా పిల్లల్ని అర్థం చేసుకునే తీరులో మరింత సమయమనం వారి భావి జీవిత గమనానికి మరింత మేలు చేస్తుందనే విషయంపై తల్లిదండ్రులందరూ శ్రద్ధ పెట్టాల్సిందే అంటున్నారు.గారాభాన్ని తగ్గించాలి..గమ్యాన్ని నిర్దేశించాలి..మారుతున్న జీవన సరళిలో ప్రధానంగా బాల్యం నుంచి..పిల్లలను నేటి అవ సరాలు భవిష్యత్తు మార్గాలు కష్టం సుఖములో కూడా స్థిరమైన మనసుతో ప్ర శాంతతను విస్పష్టంగా ధీర చిత్తంతో కలిగి ఉండే భావనలను వారి చిట్టి మన సులకు అర్థమయ్యే వారి మనసుకు తట్టేలా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మ రీ మంచిదంటున్నారు.పిల్లలపై ప్రేమ..గారాభం చేయడం మంచిదైనప్పటికీ అ తిగారాభం అనర్థదాయకమన్న లోకోక్తిని దృష్టిలో పెట్టుకుంటే పిల్లలందరు మే లిమి బంగారాలే క ద ా అంటుంటారు.అనురాగం..ఆప్యాయత..దయ మేలు కోరే విధానం..పెద్దలపట్ల గౌరవం..గౌరవ ప్రదమైన జీవన శైలి..సమాజ హితం తో కూడిన మనుగడ..చిన్న తనం నుండే పిల్లలకు నేర్పిస్తే వారి బంగారు భవి ష్యత్తుకు పునాదులు పడ్డట్లే అనే సామాజిక విశ్లేషకుల అంచనాలు గొప్పమా ర్గాలు. మిత్రత్వ వైఖరి శ్రేయ స్కరం..బాల్య దశ నుంచి కూడా చిన్నారుల తో. .తల్లిదండ్రులతోపాటు వారిని ప్రభావి తం చేసే వర్గాలన్నీ మిత్రుత్వ వైఖరితో మెలగడం.. అత్యంత శ్రేయస్కరమన్న ది గొప్ప మాటే కదా! ప్రతిరోజు కూడా పిల్లలతో కొంత సమయాన్ని తల్లిదండ్రు లు కేటాయించినట్లయితే వారి భాగోగులతో పాటు భవిష్యత్తుకు గట్టి పునాదిని నిర్మించినట్లే అంటున్నారు..ప్రధానంగా వారితో స్నేహితులుగా అది ఇష్ట మైన స్నేహితులుగా ప్రణాళిక బద్ధంగా వారి మనసుకు నచ్చే దిశగా పరిస్థితు లను మార్చుకుంటే..రాబోయే వారి జీవన చిత్రం సమాజములో గొప్పగా ఉం టుందని సామాజిక నిపుణుల మంచి మాటను ఆలకించాల్సిందే.నీతి కథలు చెప్పడం..పుస్తక పఠనం విస్తృతంగా చేపట్టడం లాంటివి చేసినట్లయితే వారి భావి జీవితానికి గొప్పగా ఉపయోగపడుతుందంటున్నారు.పిల్లలను గారాభ ము చేయడం..చిన్నప్పుడు బాగానే అనిపించినప్పటికీ తప్పు చేసినప్పుడు వెంటనే సున్నిత మనసులైన పిల్లలను ఓవైపు అర్థం చేసుకుంటూనే మంద లించడంతో పాటు మంచి..చెడును వివరించి చెప్పడం కూడా సంయమనం తో కూడిన ప్రవర్తనను పాటించడం మరి మంచిదంటూ సామాజిక నిపుణు లు..సమాజ విశ్లేషకులు అంటున్నారు.పిల్లలపై జాగ్రత్తతో పాటు..తల్లిదండ్రు ల లోతైన శ్రద్ధ ఎంతో మేలు చేకూరుస్తుంది.ఇంట్లో స్నేహితులతో పాటువిద్యా క్షేత్రాలలో ప్రతిచోట పిల్లలు గొప్పగా ఎదగటానికి వారి భవిష్యత్తును బంగారు మయం చేసుకోవడానికి అనుకూలమైన స్థితిగతులు.సామాజిక మానవీయ కోణంలో సమాజం అందించినట్లయితే పిల్లలందరి భవిష్యత్తు బంగారు మ యం..రేపటి సమాజ రూపకర్తల ముందు తరాలకు ఆదర్శ ప్రాయమన్నది జ గద్వితం.




## ప్రమాదకరంగా మారిన రహదారి ప్రక్కన బండ రాళ్లుపట్టించుకోని పంచాయతీ రాజ్ శాఖ

కారేపల్లి జనవరి 27 ప్రభాతవార్త



సింగరేణి మండలం రొట్టె మాకు రేవు గ్రామాల మధ్య గల బిటి రహదారి మార్గంలో చీమల వారి గూడెం గోవింద్ తండ గ్రామాల వద్ద రహదారి ప్రక్కన గల బండ రాళ్లు ప్రమాదకరంగా మారాయి. అసలే ఈ బీటీ మార్గం కంకరలేచి లోతైన గుంటలతో ప్రయాణించడానికి వీలు లేకుండా పోయింది. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆ రాళ్ళను



తొలగించే ప్రక్రియ పంచాయతీరాజ్ శాఖ చర్యలు చేపట్టకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారులు స్పందించే బదులు ముందస్తు చర్యలు తీసుకుంటే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది.. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోగల ఈ రహదారి మార్గం ప్రతినిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. అయితే ఈ మార్గం ప్రక్కన పెద్ద బండి రాళ్లు రహదారి ప్రక్కనే ఉండటం వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. ఎదురుగా వచ్చే వాహనాలు జాగ్రత్త లేకపోతే ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడింది ఇటీవల కాలంలో ఈ మార్గం వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ అధికారులకు పలువురు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుందిఈ విషయమై పి ఆర్ ఏ ఈ రాజశేఖర్ ను వివరణ అడగ్గా మెయింటెనెన్స్ పనుల కింద రెండు కోట్ల 90 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని టెండర్లు పిలుస్తున్నా ఎవరు ముందుకు రాకపోవడంతో జాప్యం జరుగుతుందన్నారు. త్వరలోనే బండరాళ్లను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఇప్పటికైనా పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించి బండరాళ్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH). ACP CF NO : 55 OF 2024**

**Between :**
KAPIL CHITS (HYD) PVT. LTD. **...DISPUTANT**
KHAIRATHABAD BRANCH
FMST01G-05

**AND**

Mr. B. Ram Reddy & Others **...OPPONENT**

To,
1. Mr. Ram Reddyy B, S/o. Venkanna, Aged abou 30years, Occ: Police Constable AR, Emp Code:-1646167, Id No:- 2013041276, Dept of Police, Govt of Telangana, Kothagudem, R/o. H. No:-5-162, Prabhat Nagar, Yanamboli, Palwancha, Khammam, Telangana.
2. Mr. Chandrashekhar Kallem, S/o. Mallaiah K, Aged about 30years, Occ: J.C, Emp Code:-3147 3251, Id No:-2013047171, Dept of Police, Govt of Telangana, Greyhounds, Hyderabad, R/o. Appa Junction, Vikas Nagar Police Colony, Hyderabad, Telangana.
3. Mr. Matysagiri, S/o. Bakkaiah T, Aged about 32years, Occ: J.C, Emp Code:-3086 3917, Id No:-2013045406, Dept of Police, Govt of Telangana, Greyhounds, Hyderabad, R/o. Appa Junction, Vikas Nagar Police Colony, Hyderabad, Telangana.
4. Mr. Naresh Peddi, S/o. Upendar Reddy P, Aged about 29years, Occ: Officer, Emp Code:-23176, Dept of Production, MSN Laboratories Pvt Ltd., Bollaram, R/o. H.No:-5-136, Prabhath Nagar, Pandurangapuram, Palwancha, Yanamboli, Khammam, Telangana.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs. 20,506/- You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 17-02-2026 at 3:00 PM failing which the matter will be decided exparte in accordance with law.

**By order of the court.**

**B. SRI HARI**
Advocates,
Hyderabad.


# దేశ సేవలో సింగరేణి మండల వాసి..

**అంకితభావానికి గుర్తింపుగా బెస్ట్ సోల్జర్ అవార్డు**

కారేపల్లి జనవరి 27 ప్రభాతవార్త

మైనస్ 30 డిగ్రీల కఠినమైన చలిని సైతం లెక్కచేయకుండా దేశ సేవకే అంకితమైన ఖమ్మం జిల్లా సింగరేణి మండల వాసి హావల్దార్ బానోత్ దశరథ్ కు రిపబ్లిక్ డే దినోత్సవ బెస్ట్ సోల్జర్ అవార్డు లభించింది.భారత మాత సేవలో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న సింగరేణి మండల వాసి, పొలం పల్లి గ్రామానికి చెందిన హావల్దార్ బానోత్ దశరథ్ దేశానికి గర్వకారణంగా నిలిచారు.గత 17 సంవత్సరాలుగా భారత సైన్యంలో నిరంతరంగా సేవలందిస్తున్న దశరథ్ విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, ధైర్యసాహసాలు, దేశభక్తికి గుర్తింపుగా ఆయనకు బెస్ట్ సోల్జర్ అవార్డు లభించింది. ఈ ఘనత సింగరేణి మండలంతో పాటు పొలం పల్లి గ్రామ ప్రజలను గర్వంతో




ఉప్పొంగేలా చేసింది.ఇంతకు ముందు దశరథ్ జమ్మూ,కాశ్మీర్‌లోని పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో సేవలందిస్తూ, దేశ భద్రతకు ముప్పుగా మారిన ఉగ్రవాద శక్తులపై జరిగిన అనేక కీలక ఆపరేషన్లలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన చూపిన ధైర్యం, అప్రమత్తత, విధి పట్ల నిబద్ధత ఆయనను ఉత్తమ సైనికుడిగా నిలిపాయి.ప్రస్తుతం దేశ భద్రతకు అత్యంత సున్నితమైన ప్రాంతంగా భావించబడుతున్న సియాచిన్ ప్రాంతం సమీపంలోని చైనా సరిహద్దులో దశరథ్ విధులు నిర్వహిస్తున్నారు. తీవ్రమైన మంచు తుఫాన్లు, ఆక్సిజన్ కొరత, ప్రాణాంతక వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూనే దేశ రక్షణ బాధ్యతను అలసట లేకుండా నిర్వర్తిస్తున్నారు.దశరథ్ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు, భార్య జమున, పిల్లలు సోహన్ వీర్, శ్రీనిధి పొలం పల్లి గ్రామంలో నివసిస్తున్నారు. కుటుంబానికి దూరంగా ఉన్నా దేశమే తన కుటుంబమని భావించి ఆయన చేస్తున్న సేవలు గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.హావల్దార్ బానోత్ దశరథ్‌కు లభించిన ఈ గౌరవం పొలం పల్లి గ్రామానికే కాకుండా సింగరేణి మండల ప్రజలందరికీ గర్వకారణంగా మారింది. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత ఆయనను అభినందిస్తూ, ఇలాంటి సైనికులే దేశానికి నిజమైన రక్షకులని కొనియాడుతున్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ దక్కిన అరుదైన గౌరవం

**- సిఎస్ ఆర్ సమ్మిట్‌లో హ్యుమానిటేరియన్ ఎక్సెన్స్ అవార్డుకు ఎంపిక**

**- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న డా. ఎస్.ఎల్ కాంతారావు**



భద్రాచలం ప్రభాతవార్త :

మంగళవారం గిరిజన భవన్‌భద్రాచలం నందు కార్పోరేట్ సామాజిక బాధ్యత వారి శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సౌత్ ఇండియాలో అతి పెద్దదైన సిఎస్‌ఆర్ సమ్మిట్ యొక్క న్యాయ నిర్ణేతల కమిటీ వారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం శాఖ వారి యొక్క సామాజిక సేవలను గుర్తించి ఖిహ్యుమానిటేరియన్ ఎక్సెన్స్ ఖి అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం సంస్థ వారికి అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం శాఖ గిరిజన సంక్షేమం, మారుమూల గ్రామాలలో ఆరోగ్య పరిస్థితుల మెరుగుదల కొరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. అంధత్వ నివారణ కొరకు 2400 మందికి కంటి ఆపరేషన్లు, 2500 మందికి కంటి అద్దాలు సమకూర్చుట, రక్తనిధి కేంద్రం ఏర్పాటు చేయుట, ఐఆర్సి ఎస్ హాస్పిటల్ స్థాపించి దాదాపు 90 మందికి పుట్టుకతో వచ్చు రక్తహీనత, సికిల్సెల్, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు దాదాపు నెలకు ఒకసారి రక్తం ఎక్కించి, కావలసిన మందులు సమకూర్చుడం, మారుమూల గిరిజన గ్రామాలలో 95 వైద్యశిబిరాలు నిర్వహించుట, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు నిర్వహించుట, సికిల్సెల్, తలసేమియా వ్యాధి నిర్ధారించుట మొదలగు కార్యక్రమాల నిర్వహణను గుర్తించి ఈ హ్యుమానిటేరియన్ ఎక్సెన్స్ ఖి అవార్డుకు ఎంపిక చేసినట్లు వక్తలు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మార్గదర్శకాలు, సహకారం, పర్యవేక్షణ ద్వారా నిర్వహించగలిగామని, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి. రాహుల్ సహాయ సహకారం, ఎ. శ్రీరాములు జనరల్ సెక్రటరీ ఐఆర్సి ఎస్ రాష్ట్రశాఖ వారి ప్రోత్సాహం, డా. జి, రవిబాబు డిసీహెచ్‌ఎస్ వారి సహకారం, ఐటిసి బిపిఎల్ వారి సహకారం మరియు ఐటిసి బిపిఎల్ సంస్థ వారు సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి నిర్ధారణ పరికరాలు అందించడం, వలన ఈ కార్యక్రమాలు నిర్వహించగలిగామని డా. ఎస్. ఎల్. కాంతారావు ఐఆర్సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. ఎల్. కాంతారావు ఐఆర్సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్, వై. సూర్యనారాయణ, జి, రాజారెడ్డి, డా. వి. కామేశ్వరరావు, డా. భాను ప్రసాద్, లయన్ ఎ. జగదీష్, పాతాల దుర్గా ప్రసాద్, డా. పి, రాజశేఖర్, డా. జి. వి. వి. సుదర్శన్రావు, లయన్ పల్లంటి దేశప్ప, లయన్ తిప్పిన సిద్దులు, లయన్ గోళ్ళ భూపతిరావు, లయన్ చావా లక్షీ ్మనారాయణ, లయన్ రొటేరియన్ ఎ. అబ్రహం, జి. సుధాకర్రావు, జి. సంజీవరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




# రామయ్య భక్తులకు సులువుగా దర్శనాలు జరిగేలా...

**- భద్రాద్రి దేవస్థానం ఈవో కసరత్తులు**

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ సీతారామ



చంద్రస్వామి ఆలయంలో భక్తుల రద్దీ సమయంలో భక్తులకు సులభతరంగా దర్శనం ప్రసాదాలు లభించేలా మార్పులు చేర్పులు చేపట్టేందుకు దేవస్థానం ఈవో కే.దామోదర్ రావు చర్యలు చేపట్టారు. మంగళవారం ఆయన తమ సిబ్బందితో కలిసి ఆలయ పరిసరాల్లో మార్పులు చేర్పులు చేపట్టేందుకు పరిశీలించారు. ప్రధానంగా వారాంతపు సెలవులలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ప్రసాదాల కౌంటర్లు, ఉచిత క్యూలైన్లలో మార్పులు చేసేందుకు ప్రాథమిక పరిశీలన నిర్వహించారు. ఈ సమయంలో ఆయన వెంట దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ వి.రవీంద్రనాథ్, ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# తూతు మంత్రంగా సాగిన సామాజిక తనిఖీ

**- రికవరీ, పెనాల్టీలు 39వేలు మాత్రమే**



బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన 18వ విడత ప్రజావేదికలో మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన సామాజిక తనిఖీ బృందాలు తనిఖీ నిర్వహించి గ్రామ సభలు నిర్వహించిన అనంతరం సంభందిత నివేధికలను ప్రజావేదికలో చదివి వినిపించారు. ప్రతి పంచాయతీలోనూ డిమాండ్ నో డిమాండ్ అనేది చూపకపోవడం సర్వసామాన్యమైంది అలాగే పని జరిగిన ప్రదేశంలో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పై ఆడిట్ అధికారులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కొంతమంది పనిచేసినప్పటికీ వారికి నేటికి వారి ఖాతాలో నగదు జమ కాలేదని అధికారుల ముందు ఉంచారు. అలాగే పని వేతనం కంటే అదనంగా చెల్లించినట్లు గుర్తించారు . కొంతమంది పనులకు రాకపోయినా వారి ఖాతాలో నగదు జమైనట్లు గుర్తించారు. చేసిన పని దినాల కంటే తక్కువ వేతనం పడ్డట్లు గుర్తించారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉపాధి హామీ పనికి సంబంధించి నోటీసు బోర్డులు ఏర్పాటు చేయవలసి ఉన్న కొన్ని గ్రామపంచాయతీలలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయలేదని తెలియజేశారు. పంచాయతీలలో జరిగిన అవకతవకలపై ఏపీ డి రవి అసహనం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సామాజిక తనిఖీ వేదికకు సకాలంలో కొంతమంది కార్యదర్శులు హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే సమస్య సామాజిక తనిఖీ వేదికలలో పదేపదే పునరావృతం అయితే దానికి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయడం కాకుండా పూర్తిగా విధుల నుంచి తొలగించే నిబంధన ఉందని ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సామాజిక వేదికలో బయటపడ్డ సమస్యలను భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించారు. భవిష్యత్తులో అలా జరగకుండా చూసుకుంటామని ఏపీఓ విజయలక్ష్మి సమాధానం ఇచ్చారు. 18వ సామాజిక తనిఖీ ప్రజావేదికకు ఉపాధిహామీ కూలీలు డిమాండ్ ఇచ్చిన రైతులు పనులు చేయించుకున్న రైతులు హాజరు కాకపోవడం గమనార్హం, వారికి సమాచారం లేకపోవడమా, వారే రాలేదా అనేది సంభందిత అదికారులకు తెలియాలి. ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు హాజరయ్యారు .వారిని ఉద్దేశించి ఉన్నత అధికారులు మాట్లాడుతూ విలేజ్ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీ ప్రజా వేదిక లో ఎప్పటిలాగానే నాటిన మొక్కలు చనిపోయినట్లు కొన్ని బతికి ఉంచినట్లు వ్యవసాయదారులకు మునగ, యుకాలిప్టస్ మొక్కలు పంపిణీ చేసిన అవి బతకలేదని వాటి స్థానంలో వేరే పంట పండించారని నివేదికలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అధికారి రవి మాట్లాడుతూ అవసరమైన రైతులకు మొక్కలు అందిస్తే ఉపయోగకరంగా ఉంటుందని అవసరం లేని రైతులకు మొక్కలు ఇవ్వొద్దని ప్రజాధనం వృధా చేయొద్దని సూచించారు. నర్సరీలలో మొక్కలు పెంచారు. వాటి నిర్వహణ అంతంత మాత్రమే కొన్ని గ్రామాల్లో పంపిణీ చేసినట్లుగా పేర్కొన్నారు కొన్ని గ్రామాల్లో మొక్కలు నాటితే చనిపోయాయని చూయించారు. చర్యలు అంతంత మాత్రమే ఉన్నాయి. పంచాయతీల వారీగా లక్ష్మీపురం, నకిరి పేట, వేపల గడ్డ, సారపాక, ఇర వెండి, తాళ్ల గొమ్మూరు, కోయగూడెం, ఇర వెండి, తాళ్ల గొమ్మూరు, మోతే , నాగినేని ప్రోలు , టేకుల చెరువు, బూర్గంపహాడ్, పినపాక పట్టి నగర్, ఉప్పు సాక ,మొరంపల్లి బంజర, కృష్ణ సాగర్ , అంజనాపురం గ్రామపంచాయతీ నివేదికను బిఆర్పిలు చదివి వినిపించారు. ఆడిట్ కు సంబంధించి పూర్తిస్థాయి నివేదికనులను ఎస్‌ఆర్పి రాజశేఖర్ అదనపు డిఆర్డిఓ కి అందజేశారు . ప్రజావేదికలో అదనపు డి ఆర్ డి ఓ రవి అవకతవకలును వెల్లడించారు. రికవరీ, పెనాల్టీ మెత్తం 39409 రూపాయలు విధించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివివివో రమణ, ఆడిట్ బృందం ఇంచార్జ్ అనూష, అమ్ముడ్స్ ఎస్ పి ఎమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబంతో సంతోషంగా గడపటంతో ఉద్యోగులకు నూతన ఉత్తేజం

**- ఐటిడిఏ పివో బి. రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త :ప్రతిరోజు కార్యాలయంలోని విధి నిర్వహణలో బాధ్యతగ పనిచేసి ఇంటి సభ్యుల పట్ల కూడా సమయం కేటాయించ లేక సతమతమవుతున్న ఉద్యోగులకు ప్రత్యేక సందర్భాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మనసుకు ప్రశాంతత చేకూరి ఒకే కుటుంబ సభ్యుల సంతోషంగా గడపడం కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం రాత్రి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటీడీఏ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఎట్ హోమ్ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, మెజిస్ట్రేట్ శివా నాయక్, తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఐటీడీఏ ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులు, చిన్నారుల ఆటపాటలతో పిఓ క్యాంప్ ఆఫీస్ లో పండుగ వాతావరణంల ఉండడంతో సరదాగా ఉద్యోగులతో కలిసి తగ్గాఫ్ వార్ ఆటలు ఆడిన తర్వాత చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తాను పనిచేసే కార్యాలయంలో కానీ మరియు ఇంటి విషయాలలో కానీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి సమయం కేటాయించలేకపోవడం వలన కొంత మానసిక ఒత్తిడికి గురి అవుతూ ఉంటారని, ప్రత్యేక సందర్భాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన మనసు కాస్త ప్రశాంతత చేకూరుతుందని ఆయన అన్నారు. అనంతరం క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన క్రీడలల గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, హెచ్ ఎన్ టిసి ఉదయ్ కుమార్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, జిసిడిఓ అలివేలు మంగతాయారు, ఐ టి డి ఏ కార్యాలయంలోని వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

**- సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** కార్మికులకు అన్యాయం చేసే లేబర్ కోడ్ లు





రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులు ఐకెపి లో పనిచేస్తున్న కార్మికులు మధ్యన భోజన కార్మికులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో మండల అధికారులకు మంగళవారం సమ్మె నోటీసు అందించారు దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు కార్మికులకు కనీస వేతన చట్టం అమలుచేసి 26 వేల రూపాయలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొమరం చంటి పలువురు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషి

**- రూ.140 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజలు**

మధిర జనవరి 27 ప్రభాతవార్త:

మధిర నియోజకవర్గాన్ని మధిర పట్టణాన్ని అన్ని విధాలుగా మోడల్ గా అభివృద్ధి పరిచే లక్ష్యంతో పనిచేస్తున్నానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో వైరా నది పరివాహక ప్రాంతాల ముంపు నివారించేందుకు గాను, పట్టణంలో లోతట్టు ప్రాంతాలకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు గాను విడుదల చేసిన రూ 140 కోట్ల అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్, చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండపల్లి కోటేశ్వరరావు లతో కలిసి ఆయన స్థానిక మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణంలో పనులకు భూమి పూజ చేశారు. తొలుత మృత్యుంజయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులతో వేద ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గతంలో వందల కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా విడుదల చేయించి నియోజకవర్గంలో సాగు తాగు రహదారుల విస్తరణ మోలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరిగిందన్నారు. పదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని గత పాలకులు వెనుకబాటుకు గురి చేశారు అన్నారు. మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే సంక్షేమ పథకాల అమలుతో పాటు అన్ని రంగాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది అన్నారు. మధిర పట్టణాన్ని మోడల్ గా తీర్చిదిద్దాలన్న తన ఆశయ లక్ష్యం మేరకు ఇప్పటికే సుమారు 500 కోట్ల రూపాయల నిధులను అభివృద్ధి కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో సాంకేతిక విజ్ఞాన కేంద్రాలను జవహర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు వ్యవసాయదారిత



పారిశ్రామికీకరణ ద్వారా ఈ ప్రాంతాన్ని దేశంలోనే అన్ని ప్రాంతాలతో అనుసంధానం చేసే దిశగా రహదారుల విస్తరణను చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ పేదల సంక్షేమానికి రేషన్ కార్డులను అందించామని సన్నబియాన్నీ పంపిణీ చేస్తున్నామని, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నామని, మహాలక్ష్మి పథకాన్ని అమలు ద్వారా ఉచిత బస్సు సౌకర్యాన్ని అందజేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పట్టణ మహిళల కోసం 6వేల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పన దిశగా బ్యాంకు లింకేజీలతో పరిశ్రమల ఏర్పాటుకు వారు ఉత్పత్తి చేసే ఉత్పాదనలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసే మార్కెట్లకు కొనుగోలు చేసుకునే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కాక ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిని పెంపొందించుకునే విధంగా ప్రభుత్వం ప్రణాళికయుతమైన పథకాలను అమలు చేస్తుందన్నారు.

# పాత ప్రభుత్వాసుపత్రిలో నామినేషన్ల స్వీకరణ

మధిర జనవరి 27 ప్రభాతవార్త :

మధిర మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల దాఖలుకు గాను పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో ఏర్పాటు చేసినట్లు కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు సంబంధించి నామినేషన్లను ఇక్కడే తీసుకోవడం జరుగుతుందని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు గమనించాలని కోరారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.




# ప్రజల ఆరోగ్యం కోసమే పట్టణ ఆరోగ్య కేంద్రాలు

**- ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం**

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**- 36వ డివిజన్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం,రజక భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం వైద్య విభాగం,జనవరి27(ప్రభాతవార్త):

ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూలకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్లో రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...నగరంలో అన్ని మోళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యం కోసం పట్టణ పీ.హెచ్.సీ. ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి.హెచ్.సి. లతో జిల్లా



కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మోళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం జనవరి 27, ప్రభాతవార్త:** దివ్యాంగ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి నాగేశ్వరరావు , జిల్లా అధ్యక్షులు బానోతు నాగులు ,సంఘ నాయకులు ఖమ్మం జిల్లా ట్రెజరర్ నంచర్ల పృథ్వి, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గోవిందు, కృష్ణయ్య, కేతినేని శ్రీను సిహెచ్



వేణు, మోహన్, వెంకటేష్, సాంబశివరావు, వీర మహేష్ పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

చర్ల నుండి హైదరాబాదుకు లారీలో అక్రమంగా తరలిస్తున్న గోవులను బూర్గంపహాడ్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం లారీలో పశువులను అక్రమ రవాణా చేస్తున్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై నాగబిక్షం సిబ్బందితో కలిసి మంగళవారంతెల్లవారుజామున మణుగూరు క్రాస్ రోడ్డు నందు లారీలో చింతూరు నుండి హైదరాబాదు కళేబాలకు అక్రమంగా తరలిస్తున్న 02 ఆవులు, 29 ఎద్దులు పట్టుకొని పాల్వంచ గోశాలకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. కాగా లారీలో పశువులను అక్రమ రవాణా చేయుచున్న హైదరాబాదుకు చెందిన అస్లాం ఖాన్, సమీర్లను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. చర్ల కు చెందిన రియాజ్ చింతూరు నందు అక్రమంగా పశువులను లోడ్ చేసి హైదరాబాద్ కు చెందిన కైసర్ అనే వ్యక్తికి తరలిస్తుండగా పట్టుకున్నామని అన్నారు. లారీ డ్రైవర్ జాకీర్, కైసర్, రియాజులు పరారీలో ఉన్నారని వారి ఆచూకీ కోసం గాలిస్తున్నామని తెలిపారు.

# ఘనంగా ఎలక్ట్రిషియన్ డే

దుమ్ముగూడెం . ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలో మంగళవారం ఎలక్ట్రీషియన్ డే ను ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు విద్యుత్ బల్బును కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిషన్ పుట్టినరోజు అయిన జనవరి 27న ఎలక్ట్రీషియన్ డే గా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీతానగరం గ్రామం వద్ద దుమ్ముగూడెం మండల ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ విధుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు సభ్యులందరూ ఐకమత్యంతో ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి ముక్కెర రాంబాబు మండల అధ్యక్షుడు సూరిబాబు సాంబ పృద్వి రాజేష్ సందీప్ పండు రాజు అబ్బులు రామకృష్ణ సుశాంత్ కుమార్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న ఆదివాసి భూములకు పట్టాలు మంజూరు చేయాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఆదివాసి రైతుల సాగులో ఉన్న



భూములకు తెలంగాణ పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలని ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సోంది మల్లు దొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ఆదివాసి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెండింగ్లో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి అందించారు ఈ కార్యక్రమంలో పలువురు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బ్యూటిఫుల్ లైఫ్ చేయూత

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** అనారోగ్యం తో చికిత్స పొందుతూ దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న ఒక కుటుంబానికి బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సభ్యులు చేయూతనందించారు దుమ్ముగూడెం మండల పరిధిలోని రేగుబల్లి గ్రామానికి చెందిన పడిదల నరసింహారావు అనే వ్యక్తి తలలో రక్తనాళాలు గడ్డకట్టి ఆసుపత్రి పాలయ్యాడు చికిత్సలు చేయించుటకు ఆర్థిక స్తోమత లేని ఆ కుటుంబం దాతల సహాయాన్ని కోరింది దీంతో బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సభ్యులు ఆ కుటుంబానికి మంగళవారం 2500 ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పొడుతూరి రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ అభాగ్యులకు అండగా బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి చిరు సహాయాన్ని అందించారని అలాగే హృదయం ఉన్న దాతలు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ మెడికల్ ప్రతినిధుల సంఘానికి కొత్త కార్యవర్గం ఎన్నిక

**పాల్వంచ్ టౌన్, జనవరి 27,ప్రభాతవార్త:**

తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (టిఎంఎస్ఆర్యూ) కొత్తగూడెం సబ్ యూనిట్ కొత్త కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.కొత్తగా ఎన్నికైన అధికారులు ఈ క్రింది విధంగా ఉన్నారు: అధ్యక్షుడు: జె. మధు బాబు (అరబిందో ఫార్మా) కార్యదర్శి: డి. రమేష్ (జిఎస్కె ఫార్మా) కోశాధికారి: మురళి కృష్ణ (మాక్లియోడ్స్) ఉపాధ్యక్షులు: సిహెచ్. ఈశ్వర్ (మాక్లియోడ్స్), రామకృష్ణ (మెర్క్యురీ) సంయుక్త



కార్యదర్శులు: సిహెచ్. ప్రేమ్ (అలోన్సా), డి. రాకేష్ (మైక్రో ల్యాబ్స్)పైన పేర్కొన్న అధికారులతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం తెలిపింది. కొత్తగా ఎన్నికైన నాయకత్వ బృందానికి సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.




# ప్రభుత్వ పథకాల అమలుపై మందరికలపాడు గ్రామంలో పరిశీలన

**పాల్వంచ టౌన్, జనవరి 27,ప్రభాతవార్త :**

ప్రభుత్వ పథకాలు నిష్పక్షపాతంగా పేదలందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మందరికలపాడు గ్రామపంచాయతీలో మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ఎం ఈ ఎస్) అధికారులు అనురాగ్ శ్రీ వాస్తవా, ఎండి తస్కెనల్,మయాంక్ చౌదరి, సునీల్ సర్వే,చందన్ కుమార్‌లు గత మూడు రోజులుగా గ్రామంలో పర్యటిస్తూ వివిధ ప్రభుత్వ పథకాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు.ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులు,అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలుతల్లులకు అందుతున్న సేవలు,ఆరోగ్య సేవల స్థితిగతులు,డ్వాక్రా సంఘాల కార్యకలాపాలు తదితర అంశాలపై వారు సమగ్రంగా అధ్యయనం చేశారు.అలాగే గ్రామంలో మూడు రోజుల పాటు నివసిస్తూ గ్రామస్తులతో మమేకమై గ్రామ ఆర్థిక, సామాజిక పరిస్థితులపై అవగాహన పొందుతూ ఒక చిత్రపటాన్ని రూపొందించారు .గుత్తి కోయ కుటుంబాలు ఏ విధంగా జీవనం సాగిస్తున్నాయి,వారి జీవన



పరిస్థితులు ఎలా ఉన్నాయి అనే అంశాలపై కూడా అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి వివరాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ లక్షి ్మ,ఏపీవో పోరండ్ల రంగా,గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఆశా వర్కర్ ప్రమీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో త్రివేణికి దక్కిన అరుదైన గౌరవం

**- గవర్నర్ "ఎట్ హోమ్" వేడుకలో "త్రివేణి" డైరెక్టర్ వీరేంద్ర చౌదరి**

**లక్షీ ్మదేవిపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**



విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న త్రివేణి విద్యా సంస్థలకు మరో అరుదైన గౌరవం దక్కింది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లోక్ భవన్‌లో నిర్వహించిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఎట్ హోమ్ కార్యక్రమానికి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కి ప్రత్యేక ఆహ్వానం అందింది. సోమవారం సాయంత్రం లోక్ భవన్ లాన్స్‌లో జరిగిన ఈ విశిష్ట వేడుకలో డాక్టర్ వీరేంద్ర చౌదరి పాల్గొని, గవర్నర్ ఆత్మీయ విందులో భాగమయ్యారు. రాష్ట్ర ప్రథమ పౌరుడి సమక్షంలో, పలువురు ప్రముఖులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడం త్రివేణి విద్యా సంస్థల నిరంతర కృషికి, విద్యా ప్రస్థానానికి దక్కిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గవర్నర్ నుండి ఈ ఆహ్వానం అందుకోవడం అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. ఇది త్రివేణి కుటుంబ సభ్యులందరి సమిష్టి కృషికి దక్కిన ఫలితం. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మా ప్రయత్నానికి ఇటువంటి అపురూపమైన ఘట్టాలు ఎంతో స్ఫూర్తినిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల త్రివేణి విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ను కలిసిన డీఎస్పీ, సీఐలు

**కొత్తగూడెం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:**

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొత్తగూడెం డిఎస్పీ, 3 టౌన్ సీఐ లు మంగళవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. డిఎస్పీ ఆదినారాయణ, 3 టౌన్ సీఐ



ఇంద్రసేనారెడ్డి లు వేరు వేరుగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో



సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు.

# హమాలీలకు దుప్పట్లు పంపిణి

**కొత్తగూడెం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:**

ఖమ్మంలో ప్రాంతం వైద్యులు వేములపల్లి రాజారావు 85 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పెద్ద బజార్ లో వారి కూతురు డాక్టర్ విజయలక్షి ్మ హమాలీలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా రమేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పల్లపోతు శ్రీనివాస్(వాసు), సామాజిక కార్యకర్త శ్రీ నగర్ వార్డు మెంబర్ లగడపాటి రమేష్, రిపోర్టర్ లక్ష ్మణ్, గోల్డ్ షాప్ యజమాని శశి, అయిత ప్రకాష్, బోడ్ల మహేష్



# టీయూడబ్ల్యూజే పోరాటం ఫలించింది

**- టీయుడబ్ల్యుజే అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్**

**- అక్రిడిటేషన్ల సవరణ జీవోపై టీయూడబ్ల్యూజె హర్షం**

**కొత్తగూడెం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:**

జర్నలిస్టులను విభజించేలా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో గతంలో తీసుకొచ్చిన జీవోపై ప్రభుత్వం వెనక్కి తగ్గిందని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవిలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం 252 జీవోను విడుదల చేసిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ జీవో వల్ల జర్నలిస్టులకు నష్టం జరుగుతుందని భావించి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు పాత్రికేయులు నష్టం జరిగే జీవోపై భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు



చేశారు. పోరాట ఫలితంగానే జీవో సవరణ చేసి డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రెడేషన్ కార్డులు జారీ చేస్తామని సవరణ జీవోలో ప్రభుత్వం పేర్కొందని వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల్లో తప్పనిసరిగా మహిళలకు 33శాతం జారీ చేయాలని ప్రభుత్వం పేర్కొందని చెప్పారు. అయితే డెస్క్ జర్నలిస్ట్ లకు ఎన్ని కార్డులు ఇస్తారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. యూనిట్ ఉన్న జిల్లాలకు కాకుండా అన్ని జిల్లాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్డుల సంఖ్య తగ్గించకుండా గతంలో మాదిరిగా అర్హులందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని కోరారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన నవభారత్ పబ్లిక్ స్కూల్ 46వ వార్షికోత్సవ వేడుకలు

**పాల్వంచ టౌన్,జనవరి 27,ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణ పరిధిలోని నవభారత్ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం (27012026) సాయంత్రం 46వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.వెంకటాచారి, హెడ్ ఆఫ్ సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.కె. ప్రసాద్ పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు పాఠ్యేతర కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబర్చి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలకు ఎంపిక కావడం పాఠశాల మరో మైలురాయిని అధిగమించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. వందేమాతరం నృత్యం, నా జన్మభూమి నాటిక,బుర్రకథ వంటి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజ్ఞానం వినోదాత్మకంగా మేళవించిన ఈ కార్యక్రమం తల్లిదండ్రులను ఆలోచింపజేసేలా సాగింది. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. సుమారు 2000 మంది పాల్గొన్న ఈ వేడుక విద్యార్థుల కేరింతలు, తల్లిదండ్రుల కరతాళ ధ్వనులతో ఘనంగా ముగిసింది.




# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**టేకులపల్లి జనవరి 27 ప్రభాత వార్త :**

టేకులపల్లి మండలం కొత్త తండా జి చంద్రు తండా గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో మల్లీశ్వరి పని ప్రదేశం దగ్గరికి వెళ్లి పనిచేస్తున్న కూలీలతో దినసరి వేతనం రోజుకు 307 రూపాయల పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్త తండా జీ సర్పంచ్ తారాచంద్ చంద్రు తండా సర్పంచ్ సంతోష్ ఏపీవో కలంగి శ్రీనివాస్ కార్యదర్శులు రజిత కృష్ణ చైతన్య టిఏ లు స్వప్న వెంకటకృష్ణ ఎఫ్ఏ లు బాలాజీ శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం వితరణ

జనవరి 27. ప్రభాతవార్త ఎర్రుపాలెం:

మండల పరిధిలోని రేమిడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమిడిచర్లలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కాపు వరప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఎస్.కె హుస్సేన్ ప్రత్యేక తరగతులు అయిపోయేంతవరకు స్నాక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యం మరియు ఏకాగ్రతను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల వలన అలసిపోకుండా ఉండేందుకు వారికి ఉడకబెట్టిన శనగలు ,వేరుశనగ చిక్కిలు, పండ్లు వంటి పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరావు . ఉపాధ్యాయులు ,గ్రామ ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాంబశివరావు, కుక్కల కోటేశ్వరరావు, చింతనిప్పుల శ్రీనివాసరావు . సామినేని సుమంత్ ,సామినేని రవితేజ , జిల్లెల రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## పట్టణ అభివృద్ధి పేదల సంక్షేమం ప్రభుత్వం లక్ష్యం

- 2047 విజన్‌తో త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే ప్రభుత్వ లక్ష్యం
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలి..
- గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి
- మధిరలో విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మధిర జనవరి 27 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం పట్టణాభివృద్ధి తో త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీను సాధించే దిశగా పనిచేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం మధిరలో పర్యటించిన ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండేళ్ల కాలంలో పట్టణ ప్రాంతాల్లో రకరకాల ప్రణాళికలతో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మెప్మా ద్వారా మున్సిపాలిటీల్లో మహిళలకు 6వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం చూసి చూసి అలసిపోయిన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1.03 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని అల్పాదాయ వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామనీ, వినియోగదారుల తరఫున విద్యుత్ శాఖకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందనీ భ విక్రమార్క తెలిపారు.రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు.హైదరాబాద్ పట్టణంలోనే కాకుండా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశాం. ప్రపంచ స్థాయి విద్యను పేద బడుగు బలహీన వర్గాలకు అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రం నగర రాజ్య గా అభివృద్ధి చెందుతుందన్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున పెరుగుతున్నాయన్నారు. భవిష్యత్తు తరాల సంక్షేమం ఆరోగ్యం పట్ల దృష్టి సారిస్తూ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని రూపొందించామన్నారు. హైదరాబాద్ బయమున్సిపాలిటీల పరిధిలో అనేక క్లస్టర్లుగా విభజన చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించామన్నారు . రూరల్ అగ్రి రీజనల్ ఎకానమీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పి మున్సిపాలిటీల సమీపంలోని గ్రామాల్లో ఉపాధి, ఆదాయం పొందేలా చేయడమే ప్రభుత్వం లక్ష ్యం గా ప్రతిపాదనలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఉత్పత్తులకు మున్సిపాలిటీల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడమే ప్రభుత్వ లక్ష ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధితోపాటు పట్టణాల అభివృద్ధికి పట్టణ పేదల సంక్షేమానికి చేస్తున్న కృషిని కొనసాగింపుగా భవిష్యత్తు లక్ష ్యసాధనలో అమలు చేసే కార్యక్రమాలకు ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున ఎన్నికలు విజయవంతం అయ్యేలా కాంగ్రెస్ పార్టీ గెలుపుకుమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అంతా ఉమ్మడి కుటుంబంగా భావించి సమన్వయంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

## మోగిన మున్సిపల్ నగారా....

- రేపటి నుండి ప్రారంభం కానున్న నామినేషన్లు
- కాంగ్రెస్ కూటమిలో టిడిపి సిపిఐ
- సిపిఎంతో జతకట్టిన బిఆర్ఎస్
- సీట్లు పంపిణీపై కొనసాగుతున్న చర్చలు
- ఇంకా కొలిక్కి రాని టిఆర్ఎస్ సిపిఎం సీట్ల అవగాహన




**మధిర ప్రభాతవార్త:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో ఇప్పటివరకు స్తబ్దతగా ఉన్న మధిర మున్సిపాలిటీలో రాజకీయం వేడెక్కింది. వార్డుల వారి రిజర్వేషన్లతో పాటు చైర్పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కావడంతో పెద్ద ఎత్తున ఈ పదవులపై ఆశలు పెట్టుకున్న పలువురు రాజకీయ నాయకులకు కొంత నిరాశ మిగిలింది. అయినప్పటికీ మారిన రిజర్వేషన్ల ను అనుకూల స్థితిలోకి తీసుకువస్తూ గెలుపు ఓటమి లకు సంబంధించి కొంతమంది పరస్పర అంగీకారంతో నిర్ణయానికి వచ్చిన పరిస్థితులు ఉన్నాయి. కాగా రాజకీయంగా పట్టణంలో అన్ని అంశాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న పలువురు ఆశావాహులు తమకు పోటీ చేసే అవకాశం కలుగుతుందా లేదా అనే మీమాంశ లో ఉన్నారు. ఇదిలా ఉండగా అధికార కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షమైన సిపిఐ తెలుగుదేశం పార్టీలతో కలిసి ఎన్నికల లో పోటీ చేసేందుకు సిద్ధమైంది. ఇదే క్రమంలో ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ సిపిఎం పార్టీతో జతకట్టి ఎన్నికల బరిలో దిగేందుకు అంగీకారం కుదిరింది. కాగా గత ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ సిపిఐ సిపిఎం తెలుగుదేశం పార్టీలతో కలిసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసింది. ప్రస్తుతం ఈ కూటమి నుండి సిపిఎం వెళ్లిపోవుగా మిగిలిన తెలుగుదేశం సిపిఐ పార్టీలు తమ కోరుకున్న విధంగా గతంలో లాగే టిడిపి ఆరు స్థానాలు సిపిఐ రెండు స్థానాలు అడుగుతుంది. తెలుగుదేశం పార్టీ రెండు జనరల్ స్థానాలు రెండు బీసీ ఒక ఎస్సీ స్థానాన్ని ప్రధానంగా 16 17 9 14 4 3 లతోపాటు మూడు నాలుగు వార్డులలో ఏదో ఒక దానిని కేటాయించాలని కోరుతోంది. అలాగే సిపిఐ పార్టీ మడుపల్లిలో ఒక వార్డు మధిర పట్టణంలో ఎనిమిదో వార్డు కేటాయించాలని ప్రతిపాదన చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ కూటమి పక్షాన మున్సిపల్ చైర్ పర్సన్ పదవి కాంగ్రెస్కే చెందేలా ఒప్పందంకానుండగా, టిఆర్ఎస్ సిపిఎం కూటమి కి సంబంధించి ఇప్పటివరకు వార్డుల కేటాయింపు పై అవగాహన కొలిక్కి రాలేదని తెలిసింది. అయితే టిఆర్ఎస్ పార్టీ చైర్పర్సన్ అభ్యర్థిగా నాలుగో వార్డ్ నుండి ఇప్పటికీ బిక్కీ అనితను ఆ పార్టీ ప్రకటించడం తెలిసిందే.

### - నేడు తేలనున్న కూటమి పొత్తులు

ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రేపటి నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల మధ్య పొత్తులు అవగాహన ప్రక్రియకు ఈరోజు మంగళవారం తెరపడనుంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిరలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఇన్చార్జిలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఐ తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం కానున్నారు. కూటమిలో ప్రధానంగా తెలుగుదేశం పార్టీకి నాలుగు వార్డులు సిపిఐ కి ఒక వార్డు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే సిపిఎం పార్టీ కూడా 8 వార్డుల్లో పోటీ చేసేందుకు ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం.

**మధిర మున్సిపాలిటీ వార్డులు 22 మధిర మున్సిపాలిటీ మొత్తం ఓటర్లు: 25,679 పురుషుల ఓట్లు= 12,251 మహిళా ఓటర్లు= 13,424 ఇతరులు= 4.**

## ఆర్యవైశ్య ప్రముఖులు ఇరుకుల లక్ష్మీనరసింహారావు మృతి

- సంతాపం ప్రకటించిన ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులు

మధిర జనవరి 27 ప్రభాతవార్త:



మధిర పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మీ న ర సి ం హా రా వు ( 8 5 ) మంగళవారం మృతి చెందారు. ఆయన కొద్ది రోజుల క్రితం శ్వాసకోశ ఇబ్బందులతో అస్వస్థతకు గురికాగా ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. చికిత్స పొందుతున్న క్రమంలోనే ఆయన బ్రతికి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన సతీమణి కొద్ది నెలల క్రితం మరణించారు. ఈయనకు ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. లక్ష్మీ నరసింహారావు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు వర్తక వ్యాపార వర్గాలు వివిధ స్వచ్ఛంద సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అంత్రక్రియలు బుధవారం నిర్వహించనున్నట్లు కుమారుడు బాలకోటి తెలిపారు.గారి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలగజేసింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

## గోవిందాపురం (ఎల్)గ్రామానికి చెందిన కన్నెపొగు బాబుకు మూడు చక్రాల వాహనాన్ని అందజేసిన ప్రభుత్వం

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి



చెందిన వికలాంగుడు కన్నెపొగు బాబుకు, మూడు చక్రాల వాహనాన్ని ప్రభుత్వం ఇవ్వడం పట్ల సీపీఎం పార్టీ గ్రామ శాఖ హర్షం వ్యక్తం చేసింది. సీపీఎం పార్టీ చేసిన పోరాట ఫలితంగానే బాబు కు మూడు చక్రాల స్కూటీని అందజేశారు. అని వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను పార్టీ ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం సైతం అందజేశారు. మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామానికి ,ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మాధినేని వీరభద్రరావు ఇంటికి వచ్చిన సందర్భంగా కన్నెపొగు బాబు ,ఆయనని కలిసి వినతిపత్రం అందజేయగా మాధినేని వీరభద్రరావు మాట్లాడుతూ. చాలా ఇబ్బంది పడుతున్నాడు అని బట్టి విక్రమార్క కు తెలియజేశారు. వెంటనే స్పందించి బాబు కచ్చితంగా స్కూటీ ఇస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా కన్నెపొగు బాబు సీపీఎం పార్టీ గ్రామ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మున్సిపోల్స్‌కు ముహూర్తం ఫిక్స్...

## - నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ...

## - ఏర్పాట్లు చేసిన అధికారులు...

**కొత్తగూడెం, జనవరి 27 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల కోసం నామినేషన్ కేంద్రాలు, ఎన్నికల షెడ్యూల్ వివరాలు ప్రకటించబడ్డాయి. ప్రస్తుత ఫిబ్రవరి 2026 ఎన్నికల నేపథ్యంలో, రాజకీయ పార్టీల మధ్య పొత్తుల చర్చలు, అభ్యర్థుల అభ్యర్థిత్వానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.నామినేషన్ కేంద్రాలు (డివిజన్ వారీగా)అభ్యర్థులు జనవరి 28, 29, 30 తేదీలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు తమకు సంబంధించిన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి.ప్రతి డివిజన్ కోసం కేంద్రంలు ఇలా నిర్ణయించబడింది.

**- పాల్వంచ డివిజన్ కార్యాలయం:**

డివిజన్ నెం. 0109, 3148 (మొత్తం 27 డివిజన్లు).

**- కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం:**

డివిజన్ నెం. 1019, 2430, 4960 (మొత్తం 29 డివిజన్లు).

**- సుజాతనగర్ డివిజన్ కార్యాలయం:**

డివిజన్ నెం. 2023 (మొత్తం 4 డివిజన్లు).

ప్రాథమిక ఎన్నికల షెడ్యూల్ (వార్డు సభ్యుల ఎన్నికలకు): ఈ కింది షెడ్యూల్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టీ ఎస్ ఈ సి) ప్రకటన ప్రకారం ఉంది, ఇది వార్డు సభ్యుల (కౌన్సిలర్ల) ఎన్నికలకు సంబంధించినది:ఎన్నికల నోటీసు జారీ: జనవరి 28 2026.ఓటర్ల జాబితా ప్రదర్శన: జనవరి 28 2026.నామినేషన్లు దాఖలు చేసే చివరి తేదీ: జనవరి 30 2026.నామినేషన్ల పరిశీలన: జనవరి 31 2026 (ఉదయం 11:00 గం.).చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా: జనవరి 31,



2026.తిరస్కరణపై అప్పీలు చేసే చివరి తేదీ: ఫిబ్రవరి 1, 2026.అప్పీళ్ళ పరిష్కారం: ఫిబ్రవరి 2, 2026.అభ్యర్థిత్వం ఉపసంహరణ: ఫిబ్రవరి 3, 2026 (ఉదయం 3:00 గం. వరకు).పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా: ఫిబ్రవరి 3, 2026 (ఉదయం 3:00 గం. తర్వాత). ఈ షెడ్యూల్లోని తేదీలు/సమయాలు సవరించబడవచ్చు. ఖచ్చితమైన వివరాల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టీ ఎస్ ఈ సి) నోటీసులను అనుసరించాలి. చైర్పర్సన్/మేయర్ ఎన్నికల ప్రక్రియ వేరుగా ఉండవచ్చు.

**- ప్రస్తుత రాజకీయ వాతావరణం:**

పార్టీల మధ్య పొత్తు చర్చలు: ఎన్నికల ముందు కాంగ్రెస్,సీపీఐ,సీపీఎం పార్టీల మధ్య,లేదా బీఆర్ఎస్,వామపక్షాల మధ్య పొత్తులు ఏర్పడతాయా అనేది చర్చనీయాంశంగా ఉంది.ఈ పొత్తులు సీట్ల పంపిణీ మార్పుకు దారితీయవచ్చు.అభ్యర్థుల ప్రయత్నాలు: నియమ నిర్వహణ: జిల్లా అధికారులు ఎన్నికలు సజావుగా జరపడానికి అవసరమైన శిక్షణలు ఇస్తున్నారు.ఖచ్చితత్వంగా అధికారిక టీ ఎస్ ఈ సి నోటీసులను నిర్దేశిత ఎన్నికల అధికారి వెబ్సైట్ల ద్వారా చూసుకోండి. సిద్ధత:నామినేషన్ దాఖలు చేసే ముందు అవసరమైన పత్రాలు (నివాస పత్రం, కుల ధృవీకరణ, స్వీయ ఫోటోలు, మినహాయింపు లేని నివేదిక) సిద్ధంగా ఉంచండి.సమయపాలన: ఎలాంటి ఆలస్యం లేకుండా, ప్రకటించిన సమయంలోనే నామినేషన్ కేంద్రంలో దరఖాస్తు చేసుకోండి.

# కమ్యూనిస్టు పార్టీలో భారీ చేరికలు

## - 50, 43 డివిజన్ల నుంచి 110 కుటుంబాలు చేరిక

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం, జనవరి 27 ప్రభాతవార్త:**

కొత్తగూడెం కార్పొరేషన్‌పై సిపిఐ రోజురోజుకు పట్టు సాధిస్తుంది. గత గులాబీ హవాలోనూ కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎనిమిది ప్రధానమైన వార్డులు సాధించి సత్తాచాటిన సిపిఐ అసెంబ్లీ ఎన్నికల అనంతరం కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో పరిధిలో మరింత బలం పెంచుకుంది. కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ మరింత దూకుడు పెంచింది. శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ శ్రేణులు అందిస్తున్న సేవలు పార్టీ మరింత బలోపేతానికి బాటలు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చేరికల పరంపర కొనసాగుతుండగా మంగళవారం జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని 50, 43 డివిజన్ల చెందిన 110 కుటుంబాలు జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరాయి. కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామాటాకీస్ ఏరియా 50వ డివిజన్కు చెందిన యెర్ర రాజు, తండూరి అరుణ్, కోసరబోయిన రమేష్, అజయ్, సలీం, శ్రీను, చంటి



నేతృత్వంలో 60 కుటుంబాలు సీపీలో చేరగా, పాల్వంచ పట్టణంలోని నెహ్రూనగర్ 43వ డివిజన్కు చెందిన వెంకటేష్, అవినాష్, ప్రశాంత్, మురళి కృష్ణ, నాగమణి, వెంకటేశ్వర్లు నేతృత్వంలో 50కుటుంబాలు సిపిఐలో చేరాయి. వీరికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో సిపిఐకి ఎదురు లేదని, త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 60 డివిజన్లనుంచి ప్రజాదరణ ఉన్న అభ్యర్థులను ఎంపికచేసి పోటీకి సిద్ధం చేశామన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వుప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, యాంద్ర మహేష్, బోయిన విజయకుమార్, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీబీజికేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - జెండా ఎగురావేసిన కాపుకృష్ణ

**కొత్తగూడెం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో ఏరియాలోని గనులు, అన్ని డిపార్ట్మెంట్ ల వద్ద యూనియన్ కార్యాలయాల వద్ద మంగళవారం నాడు ఘనంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి టీబీజీకేఎస్ పథకాన్ని ఆవిష్కరించారు. రామవరం లోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయము , వీకే సి ఏం ఓపెన్ కాస్ట్, పీవీకే ల లో జెండా ఆవిష్కరించిన కాపుకృష్ణ ముఖ్య ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... 2003 జనవరి 27వ తేదీన టీబీజీకేఎస్ సంఘం ప్రొఫెసర్ జయశంకర్, కొప్పుల ఈశ్వర్ గారి చేతులమీదుగా ప్రారంభించబడిందని 23వ జన్మదిన ఈరోజు చేసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. సింగరేణిలో జాతీయ సంఘాలను కాదని టీబీజీకేఎస్ ను కార్మికులు తమ గుండెలకు హత్తుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నో కొత్త హక్కులు



తీసుకురావడంతో పాటు జాతీయ సంఘాలు పోగొట్టిన కారుణ్య నియామకలను తీసుకురావడం జరిగిందని దాని ద్వారా 17000 వేల ఉద్యోగాలు కార్మికుల పిల్లలు చేస్తున్నారని అన్నారు. టీబీజీకేఎస్ కోరిక మేరకు కెసిఆర్ గారు సింగరేణిలో కార్మికులకు ఎనలేని హక్కులు అందించడం జరిగిందని ముఖ్యంగా తెలంగాణ ఇంక్రిమెంటు ,ఉచిత విద్యుత్తు, తల్లిదండ్రులకు కార్పొరేట్ ఉచిత వైద్యం లాంటి ఎన్నో సౌకర్యాలు అందించామన్నారు. గత రెండు సంవత్సరాలుగా సింగరేణిలో ఉన్న సంఘాలు సింగరేణి యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులను ఇబ్బంది పెడుతున్నాయని గెలిచినా యూనియన్స్ ప్రభుత్వం సింగరేణి ని రేవంత్ రెడ్డి గారి భావ మరిది కి దోసి పెడుతుంటే సోద్యం చూస్తున్నాయి అని త్వరలో జరగనున్న సింగరేణి ఎన్నికలలో టీబీజీకేఎస్ ఘన విజయం సాధించి మరొక్కసారి సింగరేణి కార్మికుల హక్కుల సాధన తోపాటు ఆత్మ గౌరవాన్ని రక్షి స్తుందని గులాబీ జెండాకు తెలంగాణ అభివృద్ధి ప్రజల అభివృద్ధి ముఖ్యం అని ఇది మన జెండా తెలంగాణ జెండా అని దీనిని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోరింగ్ శంకర్ సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ కుమార్, అరుణ్ ఫిట్ సెక్రటరీలు రాజకుమార్, వెంకటేశ్వర్లు, సంతోష్, ఆంజనేయులు, రాజేష్, సుధాకర్, అనుదీప్, బాలాజీ, అశోక్, కోటేశ్వరరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# బ్యాంకు ఉద్యోగులపై పని భారం తగ్గించాలి...

## - ఐదు రోజుల బ్యాంకింగ్ విధానంను వెంటనే అమలు చేయాలి...

## - కొత్తగూడెంలో బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ

**కొత్తగూడెం, జనవరి 27 ప్రభాతవార్త:**



ఐదు రోజుల బ్యాంకింగ్ విధానంను వెంటనే అమలు చేయాలనే డిమాండ్‌తో మంగళవారం కొత్తగూడెం పట్టణంలో బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రాంతీయ కార్యదర్శి కే. శ్రీకాంత్, ఎస్‌బీఐ యూనియన్ కార్యదర్శి భవానీ శంకర్, టీసీసీబీఈఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ. శాంతి, వి. కృష్ణారావు, కార్యదర్శి, డీసీసీబీ,శ్రీకాంత్, కార్యదర్శి, యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు మాట్లాడుతూ... బ్యాంకు ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం తగ్గించి, పని-వ్యక్తిగత జీవన సమతుల్యత సాధించేందుకు ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అత్యవసరం అని వారు స్పష్టం చేశారు. ఇది ఉద్యోగులకే కాకుండా ప్రజలకు కూడా మేలు చేసే నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్‌ను అమలు చేయాలని కోరారు.

# ప్రతిక్రీడలో గెలుపు ఓటములు సహజం

## - జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:**




క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. రామవరం సాధన గ్రౌండ్ లో గెట్ టు గెదర్ లెజెండ్స్ క్రికెట్ పోటీలలో ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన యంగ్ స్టార్స్ టీమ్ కు కప్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలకు వయస్సుతో సంబంధం ఉండదని ఈ టోర్నమెంట్ ద్వారా నిరూపితమైందన్నారు ప్రతీ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా జరగడం గొప్ప విషయమన్నారు.క్రికెట్ పోటీలు నిర్వహించడం ప్రస్తుత తరుణంలో అంత ఆషామాషీ విషయం కాదని పేర్కొన్నారు.ప్రతీ పోటీల్లో గెలుపు,ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్తు లో గెలుపొందుటకు కృషి చేయాలన్నారు. ఫైనల్ మ్యాచ్ యంగ్ స్టార్స్ జట్టుకి,సింగరేణి లెవన్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సింగరేణి లెవెన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 73 పరుగులు చేయగా యంగ్ స్టార్స్ లెవెన్ జట్టు 6 ఓవర్లలోనే 74 పరుగులు చేసి గెలుపొందారు.యంగ్ స్టార్ జట్టు క్రీడాకారుడు విజయ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా ట్రోఫి గెలుపొందారు.ఈకార్యక్రమంలో తోట వెంకట్,దేవర్ల రాజు,యెర్రా లింగేశ్,రాజా రమేష్,పుష్పరాజ్,కందుల నాగేశ్వరరావు,దుస్యంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్సైగా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై గా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఏఎస్సై గా పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు.వరంగల్ జిల్లా కు ఒకరు, మహబూబాబాద్ జిల్లా కు ముగ్గురు బదిలీపై వెళ్ళనున్నారు. పదోన్నతి పొందిన వారిలో...బి. వాస్య,సిహెచ్. శ్రీనివాస్ రావు,






# మంత్రి తుమ్మలకి జిల్లా రజక సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు

**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త జనవరి 27 :**

మంగళవారం ఖమ్మం నగరంలోని ఉమెన్స్ కాలేజ్ దగ్గర (ఖమ్మం) రజక సంఘం భవన నిర్మాణానికి 63 లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం ద్వారా ఇప్పించి, భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినందుకు జిల్లా రజక సంఘం తరపున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత 40 సంవత్సరాలు నుండి వెనుకబడిన రజక కుల సంఘ భవనాన్ని నిర్మాణానికి ఎంతోమంది సంఘం నాయకులు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. నేటి కీ ఆ కల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ద్వారా నెరవేరినందుకు రజక సంఘం నాయకులు, (మరియు) 36 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గూడెపు నాగరాజు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలియజేశారు. మా రజక సంఘానికి చేసిన సహాయానికి మా కులం మొత్తం మంత్రి తుమ్మలకి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటామని కొనియాడారు. ఈ కార్యక్రమం మొత్తానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బాల గంగాధర్ తిలక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావును సన్మానించిన వైద్యాధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**



ఖమ్మం నగరంలోని 36వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్రావును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సన్మానించారు. మంగళవారం 36వ డివిజన్లో 15వ ఆర్థిక సంఘం, మున్సిపల్ సాధారణ నిధులు 2.43 కోట్లతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సహకరించిన కార్పొరేటర్ ను డి ఎం ఎం హెచ్ ఓ డాక్టర్ రామారావు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ చందు నాయక్ పిఓ ఎన్హెచ్ఎం డాక్టర్ బిందు డాక్టర్ అరుణ డాక్టర్ దేవిశ్రీ డాక్టర్ నిహారిక సూపర్వైజర్ జయపాల్ రజిని తదితరులు కార్పొరేటర్ ను సన్మానించిన వారిలో ఉన్నారు.

# పిడిఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వంగూరి వెంకటేష్ ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం టౌన్, జనవరి 27(ప్రభాతవార్త):**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఉద్యమల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో జనవరి 23, 24, 25 తేదీలలో విప్లవోత్సాహ వాతావరణంలో అట్టహాసంగా జరిగి విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభల్లో పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వంగూరి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంపై చూపిస్తున్నది సవితి ప్రేమ మాత్రమేనని, ఆచరణలో మాత్రం విద్యను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ప్రతి బడ్జెట్‌లో విద్యారంగానికి అతి తక్కువ శాతం నిధులు కేటాయిస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను నిరక్ష్యం చేయడం పాలకుల ద్రోహమని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పాలనా గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రత్యేక విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం తెలంగాణ ప్రభుత్వ విద్యారంగ నిరక్ష్యానికి నిదర్శనమని ప్రశ్నించారు. విద్యాశాఖకు మంత్రి లేకుండా విద్యారంగ సమస్యలు ఎలా పరిష్కరించబడతాయని, ఇది విద్యార్థి లోకాన్ని



మోసం చేయడమేనని మండిపడ్డారు. విద్యను కార్పొరేట్ సరుకుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాకు యూనివర్సిటీ సాధనతో పాటు, దేశవ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి, యూనివర్సిటీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి–యువజన లోకాన్ని సమరానికి సిద్ధం చేస్తామని అన్నారు. పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ, పెరుగుతున్న మతోన్మాద–ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులను ఐక్యం చేసి ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై పి.డి.ఎస్.యూ తో పాటు వామపక్ష విద్యార్థి సంఘాలతో ఐక్య పోరాటాలు నిర్మించి, విద్యార్థి ఉద్యమాన్ని కొత్త దశకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కమఠం శ్రీనివాసరావుని పరామర్శించిన వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :**

సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కమఠం శ్రీనివాస రావుని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జిల్లా ప్రతినిధి బృందం పరామర్శించింది. ఇటీవల శ్రీనివాస రావు అమ్మ కమఠం సత్యవతి మరణించారు. విషయం తెలుసుకున్న డబ్ల్యూజేఐ ప్రతినిధులు యూనియన్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటికి వెళ్ళి శ్రీనివాస రావు తో పాటు ఆయన సోదరుడు కమటం రఘు లను పరామర్శించారు. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని వేడుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె మరణానికి దారి తీసిన కారణాలను, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస రావుని పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, సభ్యులు కట్టెకోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి తదితరులు వున్నారు.



# ఎస్‌బిఐటి విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 27, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏ.ఐ. డిజిటల్ విద్యను అందించే సదుద్దేశంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్ కు తమ కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థులు పాల్గొనటం పట్ల ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రశంసించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మంగళ వారం తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంతో పాటు కళాశాల విద్యార్థులకు స్కిల్ అప్ ఇంటర్న్షిప్ ఇరువురికి ఉపయోగకారిగా ఉండేలా ప్రాజెక్టును తీర్చిదిద్దినట్లు తెలిపారు.జె.యన్.టి.యు హైదరాబాద్ రిజిస్ట్రార్ సూచన మేరకు తమ కళాశాలకు ఖమ్మం జిల్లాలోని కె.జి.బి.వి. ఖమ్మం రూరల్, జడ్.పి. హెచ్. యస్. సింగరాయపాలెం, టి.యస్.ఆర్.ఈ.ఐ.యస్, ఎన్కూర్, టి.జి.యమ్.యస్. కారేపల్లి 4 పాఠశాలలను అప్పగించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ప్రతి పాఠశాలకు 8 మంది విద్యార్థుల చొప్పున కేటాయించామని మరో ఇద్దరిని అదనంగా కలిపి మొత్తంగా 34 మంది విద్యార్థులను ఈ ప్రాజెక్టుకు పంపించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు ఆయా పాఠశాలలో ఏ.ఐ. డిజిటల్ లెర్నింగ్



విధానాలపై విద్యార్థులకు నెల రోజుల పాటు శిక్షణలు అందించినట్లు కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు."అన్న అక్క" గా తమ కళాశాల విద్యార్థులు మెంటర్స్ గా వ్యవహరిస్తూ విద్యార్థులకు ఏ.ఐ. టూల్స్, ఈలెర్నింగ్, డిజిటల్ విద్య పై శిక్షణను అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తమ విద్యార్థుల పనితీరు పై ప్రతి రోజు స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు రిపోర్టును అందిస్తారని తెలిపారు. వారానికి 4 సెషన్స్ చొప్పున 4 వారాలకు 16 గంటల కోర్సును అందించారని తెలిపారు. చివరిగా ఈ ప్రాజెక్టుకు సంబందించిన రిపోర్టును అందిస్తారని తెలిపారు. తమ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరచడంతో కలెక్టర్ ప్రత్యేకంగా అభినందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్ చార్జిలు నూనె సరిత, యస్.డి. పాషా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, శ్రీనివాసరావు, ఎవివి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ డిఎంహెచ్ఓ డా చందు నాయక్‌కు ఉత్తమ అధికారిగా అవార్డు

**ఖమ్మం వైద్య విభాగం, జనవరి 27(ప్రభాతవార్త):**

వైద్య ఆరోగ్యశాఖలో అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. గా వైద్యసేవలు అందిస్తున్న డా. చందు నాయక్ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ రిపబ్లిక్ దినోత్సవాల్లో భాగంగా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందించి



అభినందించారు. జిల్లాలో తమదైన ముద్రతో ఎం.సి.హెచ్. సేవలు, అసంక్రమిత వ్యాధుల నివారణ, లెప్రసి, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ నివారణ చర్యలలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో మంచి పేరుతీసుకువచ్చారని ఈ సంధర్భంగా అధికారులు అభినందించారు.

## జంతు సంక్షేమ పక్షోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27:**

మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కో ఎడ్యుకేషన్ హైస్కూల్లో మణుగూరు పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జంతు సంక్షేమ పక్షోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు, 10వ తరగతి విద్యార్థులకు నోట్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసినట్లు మండల పశువైద్యాధికారి డా. సరస్వతి తెలిపారు. తొలుత జంతు సంక్షేమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల హెచ్ఎం జి. నాగశ్రీ, వైస్ హెచ్ఎం నాగభూషణం, ఉపాధ్యాయులు పరమయ్య వెటర్నరీ సిబ్బంది ఎస్. ప్రతాప్, పి. వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




## తుమ్మల చెరువు బోటింగ్ పాయింట్‌ను సందర్శించిన ఐటిడిఎ పిఓ

**- పడవలో ప్రయాణం చేసిన పిఓ దంపతులు**

**- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరిన సర్పంచ్**

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 27:**



అశ్వాపురం మండలంలోని కాకతీయుల కాలంనాటి ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువు లోని బోటింగ్ పాయింట్ ను ఐటిడిఎ పిఓ రాహుల్ సోమవారం సాయంత్ర సమయంలో సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో మాట్లాడి రోజుకు ఎంత మంది సందర్శకులు వస్తున్నారు, ఏ సమయం నుండి ఏ సమయం వరకు వస్తున్నారు. వారి అనుభవాలు ఏమిటి, పర్యాటకులు ఏ ఏ ప్రాంతాల నుండి వస్తున్నారు, ఏ విధంగా ఫీలవుతున్నారు, అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఇక్కడ పార్కును ఏర్పాటు చేస్తే పర్యాటకులు అధికంగా సందర్శిస్తారని, పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఐటిడిఎ పిఓ సతీ సమేతంగా తుమ్మలచెరువులో పడవలో ప్రయాణించి ప్రకృతి అందాలను ఆస్వాదించారు.

**– రహదారిని మంజూరు చేయాలని కోరిన సర్పంచ్ మర్రి సంధ్య**



తుమ్మల చెరువు బోటింగ్ పాయింట్ ను సందర్శించటానికి వచ్చిన ఐటిడిఎ పిఓ రాహుల్ ను మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య అక్కడ ఉన్నటువంటి సమస్యలను వివరించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, పర్యాటకులు ఇక్కడికి రావాలంటే ప్రధానంగా రహదారి సమస్య ఉందని, వర్షాకాలం అయితే విపరీతమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని, తుమ్మల చెరువు వెళ్లే బిటి రోడ్డు వద్ద నుండి చెరువు వరకు బీటీ రోడ్డు ను మంజూరు చేసి నిర్మించినట్లయితే కాకతీయుల కాలంలో నిర్మించిన ప్రసిద్ధిగాంచిన తుమ్మల చెరువు గొప్ప పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని, ఒక గెస్ట్ హౌస్ ను కూడా నిర్మించాలని, అలాగే నిర్వాహకులు తెలిపినట్లు ఒక పార్కును కూడా ఏర్పాటు చేయాలని, విద్యుత్ వసతిని కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీపిఓ వరలక్ష్మి, నిర్వాహకులు శృతి, వంకా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రతే పోలీసుల లక్ష్యం

**- సిఐ వెంకటేశ్వరావు**

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 27:**

ప్రజాల శాంతి భద్రతలే పోలీసుల లక్ష్యం అనిఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరావు అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించే నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలోసిఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించడం వలన కలిగే లాభలను వివరించారు. వాహనదారులు నిరక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు ప్రధాన



కారణమని తెలిపారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనదారులు సూచిక బోర్డులు, సిగ్నల్ ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని వారుతెలిపారు. తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపిడిఓ సంకీర్త్, ఎస్ఐ సురేష్, ప్రభుత్వ వైద్యులు ప్రశాంత్, ఉద్యోగులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణం

**- మణుగూరులో మేడారం జాతర స్పెషల్ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27:**



ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం ప్రయాణం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అయన మంగళవారం మణుగూరు సురక్షా బస్టాండ్ లో మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతర స్పెషల్ బస్సులను ప్రారంభించి మాట్లాడారు. మేడారం మహాజాతరకు వెళ్లే



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో మణుగూరు మండలం సురక్ష బస్టాండ్ నందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతరకు వెళ్లే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భక్తులు ఈ ప్రత్యేక బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్, ఎఎంఎఫ్ విజయ, ఆఫీస్ సూపర్డెంట్ సురేందర్ , మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు పాల్వంచ రాములు , జగిడి ప్రసాద్, గాండ్ల సురేష్, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కూచిపూడి బాబు, రహీం పాషా, దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డిల, సురేందర్ రెడ్డి గోగినేని వరలక్ష్మి., పాలమూరు రాజు,, రామ్ రెడ్డి , జీవి, ఎస్. గణేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తోలకాలపై నిఘా..

**- అక్రమ రవాణాపై కఠినచర్యలు**

**- అశ్వాపురం తహశీల్దార్ మణిధర్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 27:**




ఇసుక సరఫరా పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరగాలని, నిబంధనలకు విరుద్ధంగా గోదావరి నుంచి నేరుగా ఇసుకను తోలితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ మణిధర్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ లబ్ధిదారులు, గృహ నిర్మాణ అవసరాలు, వ్యాపార అవసరాలు ఏవైనా సరే తప్పనిసరిగా ప్రభుత్వ ఆన్లైన్ ఇసుక పోర్టల్ మన ఇసుక మన వాహనం ద్వారానే బుకింగ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. తాము దగ్గరలో ఉన్న గోదావరిలో నుంచి ఇసుకను తోలుకుంటామని, అక్రమంగా రవాణా చేస్తామని అక్రమ రవాణా చేస్తే అది సహించేది లేదని స్పష్టమైన హెచ్చరిక చేశారు. నిబంధనలను అతిక్రమించి ఇసుకను తోలిన ట్రాక్టర్లు, లారీలు, వాహన యజమానులు, డ్రైవర్లపైనా కేసులు నమోదు చేస్తామని అన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిఘా పెంచినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకుని, కేటాయించిన పరిధిలోని ఇసుక రీచ్ ల నుంచే ఇసుకను తీసుకువెళ్లాలని సూచించారు. అక్రమ దారులు అనుసరించే ఇసుక తోలకాలపై ఎలాంటి ఉపశమనం ఉండదని, చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ మణిధర్ మరోసారి స్పష్టం చేశారు.

## సింగరేణి కార్మికుల హక్కుల సాధన టీబీజీకేఎస్‌తోనే సాధ్యం

**- మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 27:**



సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కులు సాధన, సంక్షేమం టీబీజీకేఎస్ తోనే సాధ్యమని మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో టీబీ జీకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్ ) పుట్టుక సింగరేణి చరిత్రలో అపూర్వమైన ఘట్టం అని తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పాత్ర మరువలేనిదన్నారు. తొలుత నాగెల్లి వెంకటేశ్వర్లు నేతృత్వంలో అన్ని గనులు డిపార్ట్ మెంట్ లపై జెండా ఆవిష్కరణ చేసి కేక్ లు కట్ చేసుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ నాయకులు కర్రి నాగేశ్వర రావు, రమేష్ బాబు టి బి జి కె యస్ నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు సుద్దాల సంపత్, కమటం పరమేష్ కుమార్, జంగం రాజ్ కుమార్ , పీక నాగరాజు గుగులోత్ రమేష్ నాయక్ పద్దం శ్రీనివాస్, చిరుత వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్ మురళీ కృష్ణ , రవిబాబు, వినయ్ కుమార్ ప్రవీణ్ మస్తాన్, రెడ్డి, పీక శంకర్, ముత్యం, దాసుమల్ల. ప్రవీణ్ కుమార్, ఇమ్రాన్, సర్వే నరేష్, సురేష్, జ్యోతి, కటారి ప్రసాద్, కళ్యాణ్ కుమార్, ప్రేమ్ కుమార్, మహేష్, రేవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి జీతంతో గిరిజన విద్యార్థులకు అండగా నిలిచిన డాక్టర్ లాస్య

**- తండ్రి పనిచేసే కళాశాలకు 15 డ్యూయల్ డెస్కుల వితరణ**

**- హర్షం వ్యక్తం చేసిన కళాశాల సిబ్బంది, విద్యార్థులు**

**ఇల్లందు, జనవరి 27, ప్రభాతవార్త:**

నేటి తరం యువతకు ఆదర్శంగా నిలుస్తూ, తన మొదటి సంపాదనను సామాజిక సేవకు వినియోగించి ఓ వైద్యురాలు తన ఉదారతనుచాటుకున్నారు. ఇల్లందు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రామలింగేశ్వర రావు కుమార్తె, ఏఐజీ హాస్పిటల్ పేథాలజిస్ట్ డాక్టర్ లాస్య అభిషేక్, గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం వినూత్న రీతిలో స్పందించారు. మొదటి జీతంతో విద్యా దానండాక్టర్ లాస్య తన మొదటి నెల జీతం సుమారు 69 వేల రూపాయలతో, తన తండ్రి పనిచేస్తుక్నళాశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం 15 డ్యూయల్ డెస్కులను బహుకరించారు. గిరిజన ప్రాంత విద్యార్థులు మెరుగైన వసతులతో విద్యను అభ్యసించి, ఉజ్వభవిష్యత్తును అందుకోవాలనే లక్ష ్యంతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. కళాశాలలో ఘనంగా అభినందనలుఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ లాస్య అభిషేక్ మరియు ప్రిన్సిపాల్ రామలింగేశ్వర




రావులను అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా అభినందించారు. "సమాజం పట్ల బాధ్యతతో, చదువుకున్న చోటే తిరిగి సాయం చేయాలనే డాక్టర్ లాస్య ఆలోచన అభినందనీయం. ఇది తోటి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తుంది" అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది పాల్గొని డాక్టర్ లాస్య కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నికల్లో నామినేషన్ల అవకతవకలకు పాల్పడి విజయం సాధించిన అభ్యర్థులపై కేసు నమోదు చేయాలి

**టేకులపల్లి జనవరి 27 ప్రభాతవార్త :**

సర్పంచ్ ఎన్నికలలో నామినేషన్ల పత్రాలలో నేర చరిత్ర కేసుల విషయాలను బహిర్గతం చేయకుండా రిటర్నింగ్ అధికారి తో కుమ్మక్కై తమ నామినేషన్ పత్రాలలో ఏ కేసులు లేవని వారిపై ఉన్న కేసు వివరాలను బహిర్గతం చేయకుండా ఎన్నికల ముందు పోటీకి అర్హత సాధించి విజయం సాధించిన అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలని తగు ఆధారాలతో




తెలంగాణ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు గ్రహీత చరణ్ కుమార్ టేకులపల్లి పోలీస్ స్టేషన్ సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన తనను పట్టించుకోలేదని ఫిర్యాదులు ఇచ్చిన ఎటువంటి కేసు నమోదు చేయలేదని ఆరోపించారు వివరాలలో వెళితే సులానగర్ సర్పంచ్ గుగలోతు లక్ష్మ నాయక్ ఉప సర్పంచ్ ఉండేటి చెన్నయ్య ఐదో వార్డు మెంబర్ బానోతు సరిలాల్ ఈ ముగ్గురి నామినేషన్ పత్రాలలో ఏ నేరము లేదని పొందుపరిచారు వీటిపై విచారించి తగు న్యాయం చేయగలవు.

# మంచి చదువులు చదివి ఉన్నతమైన స్థాయిలో ఎదగాలి

**- మద్దుకూరు సర్పంచ్ కొడెం కృష్ణవేణి**

**- గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని మద్దుకూరు సర్పంచ్ కొడెం కృష్ణవేణి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మద్దుకూరు గ్రామంలో గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలైన పిల్లలకు ప్రతిరోజు సాయంకాలం ఉచిత చదువుతోపాటు భోజనాన్ని అందజేస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పిల్లలకు ఆట పోటీలు నిర్వహించారు. గెలుపొందన




చిన్నారులకు గ్రామ సర్పంచ్ కొడెం కృష్ణవేణి ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బడికల శ్రావణ్ కుమార్, వార్డ్ నెంబర్ కుంజా అశ్విని, ట్యూషన్ ఇంచార్జ్ కృష్ణవేణి, రామకృష్ణ, లక్ష్మీ ్మ, నాగరాజు, మణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి

**- పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 27:**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికతో కృషి చేయడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్, జడ్పిటిసి ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా పార్టీ అన్ని చోట్ల పోటీ చేస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాల్లూరి వెల్లడించారని అన్నారు. దీంట్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ వేముల కార్తీక్, వైరా నియోజకవర్గ పార్టీ



కోఆర్డినేటర్ కట్టా రామకృష్ణ ఆదేశాలతో మండల స్థాయి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి మండల వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి నాయకులు తాటికొండ చలపతిరావు, పురేటి జోగారావు, కాశిమళ్ళ ప్రేమ్ కుమార్, గడిదేశి కరుణాకర్, గణప సాయి కుమార్ పార్టీ కార్యకర్తలు, జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ.. తీయకపోవడంపై విమర్శలు

**కొత్తగూడెం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న మధువన్ హోటల్ సమీపంలో సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, ఆవిష్కరణ అనంతరం నిర్ణీత సమయంలో జెండాను తీయకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం జెండా ఆవిష్కరణ



తర్వాత తీయాల్సి ఉండగా, దీనిని నిరక్ష ్యం చేయడం తగదని పలువురు అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి జెండాను తీయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మున్సిపల్ ఎన్నికల వేళ ఇల్లందు డిఎస్పీ మార్పు

**- డిఎస్పీగా వెంకన్న బాబు బాధ్యతలు స్వీకరణ**

**ఇల్లందు, జనవరి 27, ప్రభాతవార్త:**



ఇల్లందు నూతన డిఎస్పీగా వెంకన్న బాబు బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. రెండు రోజుల క్రితం ఇల్లందు డిఎస్పీగా ఎస్ ఎస్ సారంగపాణి నియమిస్తూ జీవో విడుదలైన రెండు రోజులకే మళ్లీ మార్పులు చేస్తూ ఇల్లందు డిఎస్పీగా వెంకన్న బాబును నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హుటాహుటిన పోలీస్ శాఖలు బదిలీలు చేపడుతుండడం చెప్పుకోదగ్గ విషయం.

# అండర్19 జాతీయ రగ్బీ పోటీలకు తాటి ప్రవళికకు అవకాశం

**ఇల్లందు, జనవరి 27, ప్రభాతవార్త:**



ఇల్లందులోని సుదిమళ్ల టీజిటీడబ్ల్యూఆర్ఎస్ (గర్ల్స్ ) పాఠశాలకు చెందిన విద్యార్థిని తాటి ప్రవళిక గర్ల్స్ అండర్ 19 రగ్బీ విభాగంలో న్యూఢిల్లీలో జనవరి 30 నుండి ఫిబ్రవరి 3 వరకు నిర్వహించనున్న 69వ జాతీయ పాఠశాలల క్రీడా పోటీలు (నేషనల్ స్కూల్ గేమ్స్) లకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో తాటి ప్రవళిక ప్రతిభను చాటడం జిల్లాకే గర్వకారణమన్నారు. జాతీయ పోటిల్లో ప్రవళిక ఉత్తమ ప్రదర్శన చేసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తాటి ప్రవళికను అభినందించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఇల్లందు సిద్ధం

**ఇల్లందు అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త:**



ఇల్లందు మున్సిపల్ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల 11వ తేదీన జరగనున్న ఎన్నికలకు నేటి నుంచి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికలకు 9 మంది రిటర్నింగ్ అధికారులను ఏర్పాటు చేయగా నామినేషన్ల స్వీకరణకు ఇల్లందు మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పంచాయతీరాజ్ కార్యాలయం లను సిద్ధం చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

## వస్తువులు పంపిణీ అభినందనీయం



**తల్లాడ, ప్రభాతవార్త**

అంగన్‌వాడి కేంద్రంలో ఉపయోగించే వస్తువులు పంపిణీ చేయడం అభినంద నీయం అని ఎంపిటిసి ఏనుగు సురేష్‌బాబు అన్నారు. మండల కేంద్రమైన తల్లాడ అంగన్‌వాడీ కేంద్రంలో ఖమ్మం జిల్లా బిజేపి కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు మేనకోడలు దేవిశ్రీ పుట్టినరోజు సందర్భంగా సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా ఆధ్వర్యంలో సుమారు రూ. పది వేల విలువైన కుర్చీలు, చాపలు, వాటర్ క్యాన్, కుక్కర్ వస్తువులు పంపిణీ చేయడం చేశారు. ఎంపిటిసి మాట్లాడుతూ ఈ రోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీదాస్, సంస్థ ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పుల్లయ్యను నేటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోండి





**తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త**

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ఉద్యోగులు పదోన్నతిపై వెళ్ళిన కొత్తా పెద్ద పుల్లయ్యను ఆదర్శంగా తీసుకుంటే ప్రజలు చిరస్థాయి గా గుర్తుంచుకుంటారని డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రదీప్ అన్నారు. మంగళవారం డాక్టర్ కె. ప్రత్యూష అధ్యక్షతన సూపర్‌వైజర్‌గా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతిపై వెళ్ళిన కొత్తా పెద్ద పుల్లయ్య, బదిలీపై వెళ్ళిన డాక్టర్ రత్నకుమార్ ల అభినందన సభలో ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వర్తించడం కష్టతరమైన బాథ్యత అని, పుల్లయ్య అంచలంచెలుగా పదోన్నతి పొందడంతో పాటు ఎక్కడ పనిచేసిన తోటి ఉద్యోగులతో పాటు అధికారుల మన్ననలు పొందడంలో ఆయన కృషి అమోఘం అని కొనియాడారు. తల్లాడలోనే సుదీర్ఘ కాలం పాటు పనిచేసి, సిబ్బంది సమస్యలతో పాటు రోగులతో సమన్వయంగా ఉండేవారని ప్రతి ఒక్కరు పుల్లయ్యను ఆదర్శంగా తీసుకుని విధులు నిర్వర్తిస్తే సమస్యలు ఉత్పనం కావన్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో పాటు సిబ్బంది కృషి వల్లే తాను విధులు నిర్వర్తించడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ నవ్యకాంత్, డాక్టర్ అల్తాఫ్, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ నీష్మా, డాక్టర్ విజయ్, ఐఎన్‌టియూసి రాష్ట్ర నాయకులు సీహెచ్. భాస్కర్, శివరాజు, వెంకట నారాయణ, ఝాన్సీలక్ష్మి, భద్రమ్మ, కళావతి, సురేష్, కృష్ణ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయండి



**ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు ఆదేశం**

తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త

ఫిబ్రవరి నెలాఖరు నాటికి గ్రామపంచా యితీలో ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు ఆదేశించారు. మంగళవారం పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా పంచాయితీ కార్యదర్శులు లక్ష్యానికనుగుణంగా ఇంటి పన్ను వసూలు చేయాలని కోరారు. అలాగే పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా దోమలు విజృంభించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఫాగింగ్ చేపట్టాలని కోరారు. ప్రతి రోజు పంచాయితీ కార్యదర్శులు ఉదయం గం. 9.30కు డిఎస్ఆర్‌లో హాజరు ఉండాలన్నారు. నూతన సంవత్సరంలో ఉపాధి పనుల్లో భాగంగా నర్సరీల్లో బస్తాల్లో నింపి ఉన్న నేపథ్యంలో విత్తనాలు సిద్ధం చేయాలని కోరారు. రెవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా నాటిన మొక్కలు వంద శాతం బ్రతికేలా చర్యలు తీసుకోవడంతో పాటు వారంలోరెండు సార్లు పాదులు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఏనుగు సురేష్‌బాబు, ఏపిఓ కోటయ్య, ఈసిలు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం మంగాపురం కార్యదర్శి పరశురామ్‌ను ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా కలెక్టర్ నుండి అవార్డు అందుకున్న నేపథ్యంలో సన్మానించారు.

## నేడు మండల స్థాయి సిఎం కప్ పోటీలు

**దమ్మపేట, జనవరి 27 ప్రభాతవార్త:**

బుధవారం దమ్మపేట మండల స్థాయి సిఎం కప్ 2026 పోటీల కార్యక్రమం జరుగుతుందని ఎంపిఓ తెలిపారు. ట్రైబెల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మండల స్థాయిలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు 28వ తేదీ ఉదయం 10గంటల నుండి ప్రారంభం అవుతాయని కార్యక్రమానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరౌతారని క్రీడాకారులు సకాలం లో హాజరు కావాలని కోరారు.

## పంచాయతీలో నీటి సమస్య తలెత్తకుండా పనులు



**దమ్మపేట, జనవరి 27 ప్రభాతవార్త:**

పంచాయతీలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా పనులు చేపడుతున్నట్లు దమ్మపేట పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు అన్నారు. మంగళవారం పంచాయతీ పరిధిలోని మోడల్‌కాలనీ ప్రాంతంలో గల వాటర్ ట్యాంక్ దగ్గర నూతన అవుట్ లెట్ వాల్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రానున్న వేసవిని పరిగణలోకి తీసుకొని పంచాయతీ పరిధిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను, ఇతర పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపురంలో నీటి కష్టాలు చెక్



**అశ్వారావుపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కష్ణుడు బజార్‌లోనివాసితుల సుదీర్ఘ నీటి సమస్యకు తెరబడింది. గత కొంత కాలంగా నీటి సరఫరాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రేయ సమస్యను వెంటనే పరిష్కరించారు. సొంత చొరవతో నీటి మోటర్‌కు నూతన స్టాటర్ బాక్స్‌ను ఏర్పాటు చేయించి నిలిచిపోయిన నీటి సరఫరాను పునరుద్ధరించారు. సమస్యను సత్వరం పరిష్కరించిన సర్పంచ్‌కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ గణతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో నారాయణపురంలో సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు మంగళవారం ప్రథమ, ద్వితియ, త తీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంగాల సోమరాజు, గొంది రమేష్, సోయం ప్రసాద్, పెదపూడి సత్యవతి, పరిటాల సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. ఈ మేరకు ఎన్నికల కమీషన్‌మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. అశ్వారావుపేటలో మొత్తం22వార్డులకు ఈనెల 28 నుండి నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం కాగా 30వతేదీ నాటికి నామినేషన్‌ల ప్రక్రియ పూర్తి అవుతుంది. అనంతరం 31ననామినేషన్‌ల స్కూ ట్నీ, ఫిబ్రవరి 2 వ తేదీ సాయంత్రం 5లోపు స్కూ ట్నీలో ఫెయిల్ అయిన అభ్యర్థుల తొలగింపు, ఫిబ్రవరి 3వ తేదీ అభ్యర్థుల విత్‌డ్రాచేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఫైనల్ లిస్ట్‌ను అదే రోజు సాయంత్రం ప్రకటించడం జరుగుతుందని ఎన్నికలు ఫిబ్రవరి 11న ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ ఎన్నికల ప్రక్రియ జరుగనుంది. అనంతరం ఫిబ్రవరి 13న కౌంటింగ్ మొదలౌతుందని షెడ్యూల్‌లో తెలిపారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో నామినేషన్‌లను మున్సిపల్ కార్యాలయంలో, ఎంపిడిఓ కార్యాలయంలో, మిషన్ భగీరద ప్రాజెక్ట్ ఆఫీస్‌లో స్వీకరించనున్నట్లు తెలిపారు.

## సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయండి

**తల్లాడ, జనవరి 27, ప్రభాతవార్త**

సీఎం కప్‌లో భాగంగా మండల స్థాయిలో ఎంపిక కోసం జరిగే క్రీడలను విజయవంతం చేయాలని ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు కోరారు. ఈ నెల 28, 29 తేదీల్లో డాన్‌బాస్కో పాఠశాలలో అథ్లెటిక్స్, కబడ్డి, ఖో ఖో, వాలీబాల్ ఆటలను ఇబ్బంది కలగకుండా పీఈటీలు కృషిచేయాలని కోరారు. తల్లాడ మండలం నుండి ఎంపికైన క్రీడాకారులు మండలానికి గుర్తింపు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎంఈఓ దామోదర ప్రసాద్, పలువురు పీఈటీలు పాల్గొన్నారు.




## పేటలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి



**అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివ ద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలో 17వ వార్డులో పర్యటించి మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఈ క్రమంలో బిఆరఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేదల కోసం, రైతుల కోసం, మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి అని అన్నారు. అశ్వారావుపేట అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానంఉంటుందని స్పష్టం చేశారు. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధిపై మాట్లాడుతూతాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచనల చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రరావు, రాంబాబు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె నోటీస్‌లు అందజేత



**అశ్వారావుపేట రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:**

కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్‌ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజుకు సిఐటియు ఆద్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. మంగళవారం హమాలి వర్కర్స్ వ్యాపార సముదాయాల యాజమాన్యాలకు సమ్మెనోటీసులు అందజేస్తూ అర్జున్ మాట్లాడుతూ కార్మిక వర్గం తమ సమస్యలపై పనిదినాల కోసం సక్రమమైన పని పరిస్థితులు, వేతనాల కోసం దుర్భర పరిస్థితులనుతొలగించి కనీస హక్కుల కోసం ఆనాటి కార్మిక వర్గం అనేక త్యాగాలతో కార్మిక హక్కులు చట్టాలు సాధిస్తే బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత కార్మికవర్గాన్ని కట్టు బానిసలుగా చేసే దానికోసం లేబర్ కోడ్ లు తెచ్చిందని అన్నారు. ప్రస్తుత లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తున్న తరుణంలో సమస్త కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటిస్తేనే నిరంకుశ పాలకులు వెనకడుగు వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కెసుపాక నరసింహారావు, కామేశ్వరరావు, ఏసు, నాగేంద్ర, సత్యనారాయణ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వైరా మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం

**3 ప్రభుత్వ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు అధికారులు సర్వం రంగం సిద్ధం చేశారు. మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డుల నామినేషన్లను మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వీకరించనున్నారు**

వైరా టౌన్ జనవరి 27 (ప్రభాతవార్త)

ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు అధికారులు సర్వం రంగం సిద్ధం చేశారు. మున్సిపాలిటీలో ఉన్న



20 వార్డుల నామినేషన్లను మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వీకరించనున్నారు. ఇప్పటికే ఈ ఎన్నికలకు సంబంధించి ఏడుగురు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించారు. మొత్తం 20 వార్డులను ఏడు భాగాలుగా విభజించి అధికారులను కేటాయించారు. 1,2,3 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా కే.రమేష్ రాజు, 4,5,6 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా ముళ్ళపూడి రాంబాబు, 7,8,9 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా సిహెచ్ నాగేశ్వరరావు, 10,11,12 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా టి అనిల్ కుమార్, 13,14,15 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా టి పూర్ణచంద్రరావు, 16,17,18 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా దొండపాటి శ్రీనివాస్, 19,20 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బి శ్రీమన్నారాయణ లను నియమించారు. ఈరోజు నుంచి నామినేషన్ల స్వీకరించనున్నారు. వైరా మున్సిపాలిటీలోని 1,2,3,4,5,6,13,14,15 వార్డులకు సంబంధించిన నామినేషన్లను వైరాలోని మండల పశు వైద్యశాల సమీపంలో ఉన్న నియోజకవర్గ స్థాయి రైతు శిక్షణ కేంద్రంలో స్వీకరిస్తారు. 7,8,9,10,11,12 వార్డులకు సంబంధించిన నామినేషన్లను వైరా తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో అధికారులు స్వీకరించనున్నారు. 16,17,18,19,20 వార్డులకు సంబంధించిన నామినేషన్లను ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో స్వీకరించనున్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి రిసెప్షన్ సెంటర్ ను పోలింగ్ బాక్స్ లో భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ను ఎన్నికల కౌంటింగ్ ను వైరాలోని నియోజకవర్గ స్థాయి రైతు శిక్షణ కేంద్రంలో నిర్వహించనున్నారు.




## వైరా ఇందిరా నగర్ కాలనీ నందు చీరల పంపిణీ

**పాల్గొన్న యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్**

వైరా టౌన్ జనవరి 27 (ప్రభాతవార్త)



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు చీరల పంపిణీ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ మాట్లాడుతూ. మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళా సోదరీమణులకు కానుకగా చీరలను అందించడం జరుగుతుంది. దాంట్లో భాగంగానే మంగళవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఎంతో కృషిచేసి ముందుగా వైరా మున్సిపాలిటీలో చీరలు పంపిణీ జరగాలని. వైరా పట్టణ కేంద్రానికి చీరలను తీసుకురావడం జరిగింది. లాంచనంగా చీరల పంపిణీని ప్రారంభించారు. దాంట్లో భాగంగానే మంగళవారం ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను కానుకగా ఇవ్వాలని శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశించడం జరిగింది. దాని అనుగుణంగానే వైరా మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని ఇందిరానగర్ కాలనీ నందు ఇందిరమ్మ చీరలను మహిళలకు అందించడం జరిగింది.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తూ ద్వారా ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు మహిళల కోసం తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం పేరు మీద మహిళా స్వయం సహాయక సంఘం అక్క చెల్లెళ్ళకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న కానుక ఇందిరమ్మ చీర రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వైరా నియోజకవర్గాలలో మహిళలందరూ ఉన్నతంగా ఉండాలని వారి అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని మన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ముందుండి నడిపిస్తున్నారని. ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అని ఒక నినాదంతోని ముందుకు నడుస్తుంది దానికి అనుగుణంగా మన శాసనసభ్యులు మహిళలకు పెద్దపీట వేస్తూ ముందుగా ఏది వచ్చిన వైరా నియోజకవర్గ మహిళలకు అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని. ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను మీరంతా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని మన యొక్క ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకున్నట్టు ఉంటుందని మీరంతా సహకరించి రేపు రానున్న ఎన్నికల్లో అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని మీ అందరిని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు పమ్మి వెంకయ్య, కాకాటి ఏసు, మోదుగు లక్ష్మయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కరిశ తిరుమలరావు, కొమ్ము నారాయణ, కర్లకంటి రాజా, పమ్మి రాముడు, పమ్మి గోపాల్ రావు, కర్లకంటి నవీన్, పమ్మి విజయ్ కుమార్, పమ్మి వెంకటేశ్వర్లు, పమ్మి సైదులు, పమ్మి ముత్యం, పమ్మి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

# విద్య"తో వికసించాల్సిన విద్యార్థులే..గాడి తప్పుతునారా...?

**మైనార్టీ గురుకులంలో ర్యాగింగ్ భూతం..! క్రింది తరగతి విద్యార్థిపై "పై తరగతి" విద్యార్థులు అర్ధరాత్రి దాడి ఇంచార్జి లెక్చరర్ విధుల్లో ఉండగానే జరిగిన ఘటన..! బాధిత విద్యార్థి తల్లిదండ్రులు హాస్టల్ ముందు ఆందోళన.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సర్ది చెప్పిన ప్రిన్సిపాల్ .. ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు విజ్ఞప్తి..**

కొణిజర్ల జనవరి 27 ప్రభాత వార్త:

విద్యార్థులు తాము చదువుతున్న పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత భవిష్యత్తుకు ఎదిగి సమాజంలో వికసించాల్సిన విద్యార్థులే..? వికృత ఆలోచనలతో పెట్రేగి హాస్టల్లో నిద్రిస్తున్న తోటి విద్యార్థిపై అర్ధ రాత్రి సమయంలో కొందరు విద్యార్థులు వీధి రౌడీల్లా ర్యాగింగ్ చేసి దాడికి పాల్పడిన ఘటన మండల పరిధిలో ముస్లిం మైనారిటీ గురుకుల కళాశాల హాస్టల్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలో అమ్మపాలెం మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ కళాశాల (కాలేజీ) హాస్టల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి సోమవారం రాత్రి సమయంలో నిద్రిస్తుండగా అదే హాస్టల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కొందరు అర్ధరాత్రి సమయంలో ర్యాగింగ్ పేరుతో దాడి చేసి, అనంతరం విషయం మరెవరికైనా చెప్తే బాగోదని బెదిరించి వెళ్ళినారని. బాధిత విద్యార్థి జరిగిన ఘటన విషయాన్ని అదే రోజు రాత్రి విధుల్లో ఉన్న లెక్చరర్ తో చెప్పి, అనంతరం వాని తల్లిదండ్రులకు తెలపడంతో వారు ఆ మరుసటి రోజు మంగళవారం ఉదయం సమయంలో హాస్టల్ వద్దకి చేరుకొని ఆందోళన చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. జరిగిన ర్యాగింగ్ దాడి ఘటనపై స్థానిక ప్రిన్సిపాల్ జితేష్ పాటిల్ విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటానని సర్ది చెప్పి సంపడం జరిగిందని తెలపగా.. ఇట్టి ఘటనపై ప్రిన్సిపాల్ ను వార్త పత్రిక విలేకరి వివరణ కోరగా జరిగిన ఘటన వాస్తవమే కాగా గత సోమవారం మధ్యాహ్నం బాధిత విద్యార్థి తన పై తరగతి చదువుతున్న విద్యార్థిని "అరే" పిలిచినాడని, అది మనసు పెట్టుకొనిసుమారు అర్ధరాత్రి కరెంటు పోయిన సమయంలో, ఇంచార్జి లెక్చరర్ విధుల్లో ఉండగా, కరెంటు ఎలా పోయిందో చూడడానికి వెళ్ళగా ఘటన చోటు చేసుకో వడం దురదృష్టమని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి ఘటనపై పలువురు స్పందిస్తూ క్రమశిక్షణ లోపంతోనే సాటి విద్యార్థిపై జరిగిన ర్యాగింగ్ భూతం..దాడి, అదుపు తప్పి ప్రాణాపాయ సంభావిస్తే ఏంటని, విధుల్లో ఉన్న సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఘటన చోటు చేసుకొని ఉండవచ్చు అనే అనుమానం వ్యక్తం చేస్తూ.. విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవలసిన విద్యార్థులు ఇలా తోటి విద్యార్థులపై ర్యాగింగ్ భూతం దారి పట్టి ఇలా వికృత దాడి చేసుకోవడం సమాజ హితం కాదని, ఇదే హాస్పిటల్లో గతంలోనూ ఓ సంచలన ఘటన చోటుచేసుకోవడం శోచనీయమని, ఒకే హాస్టల్లో ఇలా వరుస సంఘటనలు చోటు చేసుకోవడం వెనుక నిర్లక్ష్య వ్యవహారధోరణి కారణంగానే జరిగిన ఘటనలు ఉదాహరణగా చెప్పవచ్చని, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడినమంచి విద్య అందేలా చర్యలు తీసుకొని, వారి ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, తల్లిదండ్రులు కూడా బాధ్యతతో తమ పిల్లల చదువులు, ప్రవర్తన తీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పలువురు ప్రజలు, మేధావులు విజ్ఞప్తి చేస్తూ, కోరుతున్నారు.

# వైరా రాజకీయ పార్టీల్లో మొదలైన సందడి



వైరా టౌన్ జనవరి 27 (ప్రభాతవార్త)

వైరా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీల్లో హడావుడి మొదలైంది ఆశావాహులు తమ తమ స్థానాలను గుర్తిస్తున్నారు. . కాంగ్రెస్ పార్టీ మంగళవారం క్యాంపు కార్యాలయంలో 20 వార్డుకు సంబంధించిన పోటీ చేసే అభ్యర్థుల నుంచి అప్లికేషన్ స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్క వార్డు నుండి ఐదు నుంచి పది అప్లికేషన్ రావడం కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడుతోంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో కూడా ఇటువంటి పరిస్థితి నెలకొంది 20 వార్డులలో ఆశావాహులు దాదాపు 65 మంది పైగా దరఖాస్తులను ఎన్నికల కార్యాలయంలో అందించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎన్నిక కత్తి మీద సామీ ల తయారయింది. ముఖ్యంగా మరి ఐదో వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ ఐదో వార్డునుండి పోటీ చేస్తానంటూ మరొకసారి పార్టీ నాయకులకు స్పష్టం చేయటంతో అయోమయం నెలకొంది. 12వ వార్డులో పోటీ చేయమని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సూచించినట్టు తెలుస్తోంది. అయినా కానీ వివిధ మార్గాల ద్వారా ప్రయత్నిస్తూఐదో వార్డుకే పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది అంతగా పట్టుబడితే ఆ వార్డులో ఏం జరుగుతుందో చూడాలి మరి. ఏది ఏమైనా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గత మూడు రోజుల నుండి అధికార పార్టీకి సిపిఎం పార్టీతో పొత్తు పెట్టుకుని సవాల్ విసురుతుంది. కొంత సానుకూల పరిస్థితులు ఉన్నాయని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఏది ఏమైనా టిక్కెట్ల కేటాయింపులు ఇరు పార్టీల వారికి ఎంపిక చేయటం అంత సులభంగా కుదిరేటట్టు లేదు. ఏది ఏమైనా వైరా మున్సిపాలిటీ ఎన్నికలు జిల్లాలోని రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.




# మోగిన మున్సిపల్ ఎన్నికల "సైరన్"...

**- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ...**

**- అమల్లోకి వచ్చిన "కోడ్"...**

**- నియోజకవర్గంలో 43 కౌన్సిలర్లకు ఎన్నిక...**

**సత్తుపల్లి జనవరి 27 ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ మంగళవారం విడుదల చేయటంతో నేటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్ల అయింది. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, వారు ఇప్పటికే అభ్యర్థులను సిద్ధం చేసుకుని రెడీగా ఉన్నారు. నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కావడంతో ఇరు పార్టీలకు చెందినవారు గెలుపు గుర్రాలను రంగంలోకి దించడానికి సై అంటున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీ లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. నేటినుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై ఈనెల 30 వరకు జరగనున్నటంతో సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 కౌన్సిలర్లకు, కల్లూరు మున్సిపాలిటీలో 20 కౌన్సిలర్లకు నామినేషన్ల దాఖలు చేయనున్నారు. వచ్చేనెల 11వ తేదీన ఎన్నికలు పోలింగ్, కౌంటింగ్ ఫలితాలు ఫిబ్రవరి 13వతారీకునవెల్లటించనున్నారు.



**- నామినేషన్ల స్వీకరణ కౌంటర్లు...**

సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం లో వార్డు సభ్యుల కోసం వివిధ పార్టీల నుండి నామినేషన్ల వేసేవారికి ఎనిమిది కౌంటర్లను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణకు పదిమంది రిటర్నింగ్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగింది. 1,2,3,వార్డులుకు చెందిన వారు కార్యాలయంలోని శానిటేషన్ సెక్షన్ గదిలో నామినేషన్ లు దాఖలు చేయాల్సి ఉంది. 4,5,6, వార్డకు చెందినవారు శానిటేషన్ సెక్షన్ రూములో నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది.7,8,9, వార్డులకు చెందినవారు టౌన్ ప్లానింగ్ సెక్షన్గదిలో,10,11,12 వార్డులకు చెందినవారు మెప్మా గదిలో, 13,14,15, వార్డులకు చెందినవారు మెప్మా సెక్షన్ గదిలో, 16,17,18, వార్డకు చెందినవారు మేనేజర్ చాంబర్లో,19,20,21, వార్డులకు చెందినవారు కార్యాలయంలో అకౌంట్స్ సెక్షన్ గదిలో, 22,23, వార్డులకు చెందినవారు కార్యాలయంలో సిటిజన్ సెంటర్లో నామినేషన్ దాఖలు చేయాల్సిందిగా అధికారులు ఏర్పాటు చేశారు.

**- మున్సిపాలిటీలో మహారాణులు...**

మారిన రాజకీయ రిజర్వేషన్ల సమీకరణల దృష్ట్యా సత్తుపల్లి మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో నాలుగో సారీ జరుగుతున్న ఈ ఎన్నికలలో 23 వార్డులకు గాను 11మంది నారీమణులు ఉండటంతో ఈసారి పాలకవర్గంలో మహిళల సంఖ్య అధికం కానుంది. జనరల్ మహిళకు మున్సిపల్ చైర్మన్ పీఠం రిజర్వ్ కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలకు చెందినవారు ఎవరికి వారు ఈ ఎన్నికలనుప్రతిష్టాత్మకంగా తీసుకొని మున్సిపల్ గడ్డపై తామంటే తాము జెండా ఎగరవేస్తామని ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం కప్ క్రీడల పోటీపై సమీక్ష

**పెనుబల్లి, జనవరి 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెనుబల్లి వి ఎం బంజర హైస్కూల్లో బుధవారం నుండి రెండు రోజులు పాటు జరగనున్న సీఎం కప్ క్రీడల పోటీపై పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. గ్రామీణ స్థాయి సీఎం కప్పు క్రీడల పోటీల్లో విజేతలు మండల స్థాయిలో ఆడేందుకు అర్హత సంపాదించారని, జరగనున్న క్రీడలను క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తహశీల్దార్ వీరభద్ర నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంఈఓ మోహన్ రావు ఆర్ఐ సక్రునాయక్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాలల్లో "ఫ్రీ డెలివరీలాపై దృష్టి"...

**- డివిజన్లో 3136 ఫ్రీ డెలివరీలు పూర్తి...**

**- డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రదీప్ బాబు..**

**సత్తుపల్లి జనవరి 27 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్యశాలల్లో ఎక్కువ శాతం గర్భిణీలను ఫ్రీడెలివరీల కోసం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు సత్తుపల్లి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం ప్రదీప్‌బాబువెల్లడించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఏప్రిల్ నెల నుంచి మార్చి 2026వరకు డివిజన్ వ్యాప్తంగా ఇచ్చిన ఫ్రీ డెలివరీ టార్గెట్ 3672 డెలివరీల గాను 2025 డిసెంబర్ నెల వరకు3,136 డెలివరీ సంఖ్య పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. మంగళవారం సత్తుపల్లి ఆయన కార్యాలయంలో ప్రభాతవార్త కలవుగా పై విధంగా వివరించారు. డివిజన్లోని ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇచ్చిన ఫ్రీ డెలివరీ టార్గెట్లలో గత ఏడాది డిసెంబర్ నెల వరకు జరిగిన డెలివరీ ల సంఖ్యను పీహెచ్సీ లు వారిగా వివరించారు. చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు ఇచ్చిన టార్గెట్ 369 గాను, ఇప్పటివరకు 323 డెలివరీలు పూర్తి అయ్యాయి. గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఇచ్చిన టార్గెట్ 846 గాను ఇప్పటివరకు 730 పూర్తి అయ్యాయి. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇచ్చిన 313 టార్గెట్ గాను ఇప్పటివరకు 257 పూర్తి అయ్యాయి.



లంకా సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 666 లక్ష్యం కాగా, ఇప్పటివరకు 554 పూర్తి, తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 591 లక్ష్యం కాగా, ఇప్పటివరకు 491 పూర్తి అయ్యాయి, ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 360 లక్ష ్యం గాక , ఇప్పటి వరకు 303 పూర్తి అయ్యాయి. ఏంసూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 502 లక్ష ్యం గాక, ఇప్పటివరకు 453 పూర్తి అయినట్లు ఆయన వివరించారు. ఈ డెలివరీ సంఖ్య ప్రభుత్వం హాస్పట్లలో 1,030 పూర్తి కాగా, ప్రైవేట్ హాస్పిటల్స్ లో 1,315 కాగా, ఇతర జిల్లాల్లో డెలివరీలో అయిన సంఖ్య 791 నమోదయినట్లు డాక్టర్ ప్రదీప్ బాబు వివరించారు. ప్రభుత్వం డివిజనకు ఇచ్చినటువంటి డెలివరీల సంఖ్య లక్ష్యం మిగిలిన రెండు నెలల వ్యవధిలో పూర్తి చేస్తామని ఆయన వివరించారు. డివిజన్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతిరోజు 100 నుండి 120 వరకు ఓపీలు వస్తున్నాయని పీహెచ్సీల్లో ఎంతో విలువైనఅన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని,ప్రమాదకరమైనటువంటి పాము కాటుకి, కుక్క కాటుకి మందులు కూడా సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వ వైద్యశాలను ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ ప్రదీప్ బాబు కోరుతున్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డు అందుకున్న మాణిక్ రావు

**వేంసూర్,జనవరి 27,ప్రభాతవార్త:** వేంసూరు మండల తహసిల్దార్ మాణిక్ రావును ఉత్తమ తహసిల్దార్ అవార్డుకు ఎంపిక చేశారు.77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా,వేంసూరు మండల మేజిస్ట్రేట్ మాణిక్యరావు ఉత్తమ తహసిల్దార్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మాణిక్యరావు మాట్లాడుతూ అవార్డు



అందుకున్నందుకు సంతోషంగా ఉంది అని,తాను విధులు పట్ల నిర్వహించే ఉత్తమ పద్ధతిని గ్రహించి తనకు అవార్డు అందించిన అధికారులను మాణిక్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ను ప్రజా ప్రతినిధులు ,డిటి బంతిరాం,ఆర్ఐ లు లక్ష ్మణ్, ప్రసన్నకుమార్, ఎంపీడీవో కావ్య,ఎంపీఓ రంజిత్ కుమార్,వేంసూరు మండల ప్రజలు తాసిల్దార్ ను అభినందించారు.

# సింగరేణి బెస్ట్ ఉద్యోగిగా ఎంపికైన రామ్..

**- జిఎం చేతుల మీదుగా అవార్డు...**

**సత్తుపల్లి జనవరి 27 ప్రభాతవార్త:**




సత్తుపల్లి సింగరేణి ఏరియా లోని జెవిఆర్ ఓసి లో సర్వే డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఇనుముల రామును సింగరేణి ఉత్తమ ఉద్యోగిగాఉన్నతాధి కారులు ఎంపిక చేశారు. 77వ గణతంత్రం దినోత్సవం సందర్భంగా విజిలెన్స్ అవర్ రెస్పాన్సిబులిటీ అనే టాపిక్ మీద ఎస్సే రైటింగ్ నిర్వహించారు. ఈ పోటీలో రాము ఫస్ట్ ప్రైస్ సొంతం చేసుకోవడంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నూతన జనరల్ మేనేజర్ కార్యాలయం లో జరిగిన వేడుకల్లో సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా ఇనుముల రాము బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును అందుకున్నారు. గతంలో ఇలాంటి ప్రైజులు కూడా సింగరేణి డే రోజున బెస్ట్ ఎంప్లాయ్ అవార్డుగా తీసుకొని క్రమశిక్షణ గల ఉద్యోగిగా పలువురు మన్నలను పొందారు.

# దేశభక్తి లేని దైవభక్తి, దైవభక్తి లేని దేశభక్తి సంపూర్ణం కావు...

**- గురుపాదుకాపీఠంలో అన ఘానంద స్వామి...**

**సత్తుపల్లి జనవరి 27 ప్రభాతవార్త:**



దేశభక్తి లేని దైవభక్తి దైవభక్తి లేని దేశభక్తి సంపూర్ణం కావని తెలియజేసే ఉద్దేశంతో కామయ్యపాలెం శ్రీ దత్తాత్రేయ సిద్ధయంత్ర సహిత గురుపాదుకాపీఠంలో అన ఘానందస్వామివెల్లడించారు. కామయ్యపాలెం శ్రీదత్తాత్రేయ సిద్ధ యంత్ర సహిత నవ గురుపాదుకా పీఠంలో జనవరి 26వ తేదీ భారత గణతంత్ర దినోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకొనిఅనఘానంద స్వామి భరతమాత కృష్ణ శిలా విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల త్యాగ ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్న ప్రతి ఒక్క భారతీయునికి దేశ చరిత్ర గురించిన అవగాహన ఉండాలని, ముఖ్యంగా యువతలో దేశభక్తిని పెంపొందించాలని,భారతదేశానికి హిందూ ధర్మానికి పూర్వవైభవం ప్రాప్తించాలని పేర్కొన్నారు. అందుకోసం ప్రతి దేవాలయం దైవభక్తి, సనాతన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశభక్తిని గురించి కూడా అవగాహన కల్పించే ఒక ఆధ్యాత్మిక పాఠశాలగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, సమరసత ఫౌండేషన్ ప్రముఖులు కూడా ప్రసంగించారు. దేశ భక్తికి అద్దం పట్టేలా మక్కిన వారిగూడెం హేమ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.



ప్రజలలో దేశభక్తిని కలిగించడం కొరకు ఇటువంటి కార్యక్రమాలు ప్రతి దేవాలయంలో చేపడితే బాగుంటుందన్న అభిప్రాయాన్ని స్వామి అనఘానంద వెలిబుచ్చారు..

# ప్రభుత్వ హాస్పిటల్ లో కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు

**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**

జిల్లా లోని ప్రభుత్వ హాస్పిటల్స్ లో రోగులకు కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందజేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు వెల్లడించారు. జిల్లా లోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో అవసరమైన మందులు రోగులకు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. మంగళవారం చెరువుమాధారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వైద్యం కోసం వచ్చిన రోగులను వైద్యపరమైన సేవలు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో పలు రికార్డులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న షెడ్ పనులను ఆయన పరిశీలించారు. నేలకొండపల్లి నుంచి పీ.హెచ్.సి ని చెరువుమాధారం గ్రామంకు తరలించిన తరువాత ఏర్పాటుచేసిన సౌకర్యాలు గురించి



ఆయన అడిగి తెలుసుకున్నారు. అవసరమైన తాత్కాలిక మరమ్మతుల గురించి వైద్యాధికారులతో చర్చించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ జిల్లాలో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. రోగులకు మందుల కొరత లేదన్నారు. చెరువుమాధారం పి.హెచ్.సి ని కొత్తగా ఏర్పాటు చేసిన తరువాత ప్రతీ రోజు 60 మంది కి పైగా రోగులు వైద్యం కోసం వస్తున్నారని చెప్పారు. అన్ని రకాల వైద్య సేవలు సంపూర్ణంగా అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం దగ్గు జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా ఉందన్నారు. చలి తీవ్రత తగ్గిన తరువాత తగ్గే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. ప్రజలు ప్రభుత్వ హాస్పిటల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెరువుమాదారం పీ.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్.ఆర్ శ్రావణ్ కుమార్, వైద్యాధికారులు డాక్టర్ సన, డాక్టర్ నాగమణి, సిహెచ్ఐ శాంత కుమారి, హెచ్ఈఓ లు చంద్రశేఖర్, బి. వీరన్న, సీనియర్ నర్సింగ్ అధికారి మార్తమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ అనీల్ కుమార్, ఫార్మసిస్ట్, నర్సింగ్ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలను పై ఐక్యంగా ఉద్యమించండి

**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ, రైతాంగ వ్యతిరేక విధానాల పై పై రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపు నిచ్చారు. మంగళవారం మోటాపురం గ్రామం నందు తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్, చైతన్య సేద్యం పత్రిక డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, అవసరమైన విత్తనాలు,




ఎరువులను సకాలంలో అందించడలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసపూరిత మాటలతో కాలం గడుపుతోందని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా మరింతగా ఉద్యమాలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పాలేరు డివిజన్ కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు, అధ్యక్షులు బిక్కసాని గంగాధర్, నేలకొండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నర్సింహారావు, కూసుమంచి, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి ప్రతాపనేని వెంకటేశ్వర్లు, బింగి రమేష్, మోటాపురం, అనాసాగరం, రాజేశ్వరపురం, వెంకటాయపాలెం గ్రామ సర్పంచులు ఏలూరి రామారావు, బొడ్డు రాంబాబు, దండ రంగయ్య, రైతులు ఎడ్ల తిరుపతిరావు, నున్న మధుసూదన్ రావు, ఏలూరి రంగారావు, భాగం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మోగిన ఏదులాపురం మున్సిపాలిటీ నగారా..

**.ఏదులాపురం మున్సిపలిటిలో నేటి నుండి నామినేషన్ల స్వీకరణ... అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన మున్సిపల్ అధికారులు... మొత్తం ఓటర్లు 45,256, 32 వార్డులు,69 పోలింగ్ స్టేషన్లు... 13 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు...**

ఖమ్మం రూరల్ ప్రభాత వార్త ఏదులాపురం మున్సిపాలిటి

ఎన్నికల నగారా మంగళవారం మోగింది. 28వ తేదీ బుధవారం నుండి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కానుంది. నామినేషన్ల చివరితేది 30 వరకు శుక్రవారంతో ముగుస్తుంది. 31వ తేదీన నామినేషన్ల పరిశీలిన ఉంటుంది. 3వ తేదిన ఉపసంహరణలు ఉంటాయి. 11వ తేదిన పోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. 13వ తేదిన ఓట్ల లెక్కింపు, ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. మున్సిపాలిటిలో మొత్తం ఓటర్లు రూరల్ మండలంలోని 12 గ్రామాలను కలిపి ఏదులాపురం మున్సిపాలిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మున్సిపాలిటిలో మొత్తం 32




వార్డులు ఉండగా అందులో 45, 256 మంది ఓటర్లు ఉన్నారు. అందులో మహిళలు 23,511 మంది, పురుషులు 21,742 మంది ఓటర్లు ఉన్నారు. ఇతరులు 3 ఉన్నారు. మున్సిపాలిటిలో మొత్తం 32 వార్డులకు సంబందించి 69 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు మొత్తం 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు, మూడు వార్డులకు కలిపి ఓ నామినేషన్ కేంద్రం ఉండేలా ఏర్పాటు చేశారు. అందులో విలీన పంచాయతీ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయం తదితర వాటిని కేటాయించడం జరిగింది. అభ్యర్థులు తమకు కేటాయించిన కేంద్రాల్లో మాత్రమే నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అందులో వార్డుల వారీగా 1వ వార్డు, 2వ వార్డుకు సంబంధించి రాజీవ్ గృహకల్పలోని స్ప్రింగ్ లీఫ్ పాఠశాలలో నామినేషన్ కేంద్రం. 3,4,5, 6,7,22,23,24,25,26, 27,28,29, 30,31,32 వార్డులకు సంబంధించిన అభ్యర్థులు ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీపీ రూమ్, స్త్రీ శక్తి భవన్, మీటింగ్ హాల్, ఎంపీడీవో, ఏపీఎం గదులలో నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. 8,9,13 వార్డులు అభ్యర్థులు చిన్న వెంకటగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో, 10,11,12 వార్డుల వారు గుదిమళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో 14,15 వార్డులవారు తెల్దారుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 16,17 వార్డుల వారు మద్దులపల్లి గ్రామ పంచాయతీలో 18,19 వార్డుల వారు బారుగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 20,21 వార్డుల వారు ముత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

**రిజర్వేషన్లు ఇలా.....**

ఏదులాపురం మున్సిపాలిటిలో మొత్తం 32 వార్డులు ఉండగా అందులో ఈ విధంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్సీ మహిళకు కేటాయించడం జరిగింది. ఎస్టీ 3, ఎస్సీ 7, బీసీ6, జనరల్16 సీట్లు కేటాయించడం జరిగింది.




# సీఎం కఫ్ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కఫ్2026 మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి క్రీడల బ్రోచర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. క్రీడా పోటీల వలన గ్రామీణ ప్రాంతాలలో దాగి ఉన్న క్రీడా ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. ఈ నెల 30న బాలుర, 31వ తేదీన బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో విజేతలను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పీఈటీలు అన్నపూర్ణ, రామకృష్ణ, సోడెపొంగు ప్రశాంత్ పాల్గొన్నారు.

# పూజలతో ఘరానా మోసగాళ్లు..!!

## గ్రామస్తులు ఫిర్యాదుతో ఐదుగురు పై కేసు నమోదు

**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :**

మీ ఇంట్లో దోషం ఉంది, మీ కుమారుడుకు పిల్లలు కలగలేదా, మీకు పట్టిన శని పోవాలంటే తాయత్తు కట్టాలి, లేకుంటే కీడు జరుగుతుందని ప్రజలను భయపెట్టి దందాకు పాల్పడుతున్న వారిని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి రాజగురువులు వస్తున్నారని, పూజలు చేస్తే మీకు, మీ కుటుంబాలకు మంచి జరుగుతుందని సోమవారం రాత్రి చాటింపు వేయించారు. దీంతో గ్రామస్తులు జలబిందెలతో స్వాగతం పలికేందుకు మంగళవారం సిద్ధమయ్యారు. రాజ గురువులుగా చెప్పుకునే వారు సినిమా సెట్టింగ్ స్థాయిలో ఓ గుర్రం, ఓ డీసీఎం వాహనంలో సూర్యాపేటకు చెందిన ఐదుగురు రాజ గురువుల పేరుతో గ్రామంలోకి ప్రవేశించారు. దీంతో కొంత మంది వారికి స్వాగతం పలికారు. ఇదే అదునుగా భావించి వారు పిలవకున్నా ఇంటి ముందుకు వెళ్లి మీ ఇంట్లో దోషం ఉందని, దోష నివారణ చేయకుంటే మీకు కీడు జరుగుతుందనీ, ప్రమాదం పొంచి ఉందని ప్రజలను భయపెట్టారు. మరి కొంత మంది ఇళ్లకు వెళ్లి మీకు పట్టిన శని పోవాలంటే తాయత్తు కట్టించుకోవాలని లేకుంటే మీకు తీరని నష్టం జరుగుతుందని వారిని భయపెట్టారు. మరో ఇంటికి వెళ్లి మీ కుమారుడుకు పిల్లలు కలగకపోవటంకు దోషం కారణమని, ఆదోషం వెళ్లి పోయేలా పూజలు చేస్తానని చెప్పటంతో భయపడి ఓ మహిళ రూ.2 వేలు చెల్లించింది. ఇలా గ్రామంలో ప్రతీ ఇంటిని భయపెట్టేలా రాజ గురువులు సంచరించటంతో గ్రామస్తులకు అనుమానం వచ్చి వారిని నిలదీశారు. వారు చెప్పే మాటలకు పొంతన లేకపోవటంతో స్థానికులు 100 కు ఫిర్యాదు చేయటంతో నేలకొండపల్లి పోలీసులు ఐదుగురు ను అదుపు లోకి తీసుకుని విచారణ చేపట్టారు. అనంతరం ఐదుగురు పై కేసు నమోదు చేశారు.



# అందరివాడు ఉన్నం పెద్ద వీరయ్య

**నేలకొండపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:**

నిరంతరం ప్రజల అభివృద్ధి సంక్షేమం కోరే అందరివాడు ఉన్నం పెద్ద వీరయ్య అని పలువురు వక్తలు ఘనంగా కొనియాడారు. మంగళవారం ముజ్జుగూడెం గ్రామం నందు స్వర్గీయ ఉన్నం పెద్ద వీరయ్య (మాలీ పటేల్) స్మారక విగ్రహాన్ని వారి మనుమలు ఉన్నం కొండలరావు, ఉన్నం కోటేశ్వరరావు, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆవిష్కరించారు. అమరజీవి ఉన్నం పెద్ద వీరయ్య సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు ఉన్నం వెంకయ్య, నాచేపల్లి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ, ఎండి వాజిద్, మరికంటి వేణుబాబు, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, మండల బిఆర్ఎస్ నాయకులు చింతమళ్ళ వెంకటేష్, సోడెపొంగు ప్రశాంత్, మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు ముక్తవరపు కిషోర్, ఉన్నం పెద్ద వీరయ్య వారసులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

## పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**కొత్తగూడెం, జనవరి 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు,



సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షి ంచాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, అశ్వరావు పేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధి లో 24 వార్డ్ లకు ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు ఎన్నికల నిర్వహణకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి ్మ,, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎన్నికల నోడల్ అధికారులు బాబురావు, త్రినాథ్ బాబు, రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల

## 64 లక్షల రూపాయలతో రజక భవనం శంకుస్థాపన

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త జనవరి 27**

ఖమ్మం పట్టణంలో 36 డివిజన్ వెంకటేశ్వర నగర్ లో ఖమ్మం నగరపాలక సంస్థ సాధారణ నిధుల తో 36వ డివిజన్ నందు రూ రెండు కోట్ల 43 లక్షల రూపాయల వ్యయంతో నిర్మితమైన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. 36వ డివిజన్ నందు 64 లక్షల రూపాయలతో రజక భవన శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రక్త పరీక్షలు, ప్రాథమిక వైద్యం అందిస్తారని, అత్యవసర వైద్య సేవలు చేస్తారని, తెలియజేశారు. పట్టణ సుందరీకరణతో పాటు శ ీ ీ రోడ్లు వెడల్పు చేయడానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మున్సిపల్ చైర్మన్ పునుకొల్లు నీరజ, 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామారావు, జిల్లా వైద్య అధికారి రామారావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ ్మనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, మాజీ కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాలగంగాధర్ తిలక్, పలువురు మున్సిపల్ కార్పొరేటర్లు, 36వ డివిజన్ కాంగ్రెస్ ఇన్చార్జి గూడెపు నాగరాజు, వైద్యశాఖ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

# వన్యప్రాణుల సంరక్షణ పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

## జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్



**కొత్తగూడెం, జనవరి 27 ప్రభాతవార్త:**

అటవీ ప్రాంతాలకు ఆనుకొని ఉన్న గ్రామాల్లో మానవులు వన్యప్రాణుల మధ్య పెరుగుతున్న సంఘర్షణల నివారణ కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్ సూచించారు. ఐడిఓసి కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో మానవ వన్యప్రాణి సంరక్షణ అనే అంశంపై ఒక రోజు వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్, కొత్తగూడెం డీఎస్పీ, పాల్వంచ డీఎస్పీ, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, విద్యుత్ శాఖ కొత్తగూడెం ఎస్ఈ, అటవీ మండల అధికారులు ఎన్జీవోలు సర్పంచ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి మాట్లాడుతూ.... అటవీ గ్రామ సమీప ప్రాంతాల్లో నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా మానవ వన్యప్రాణి సంరక్షణలను తగ్గించవచ్చు అని వక్తలు సూచించారు. ఈ దిశగా అటవీ శాఖలో శాఖతోపాటు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మానవులు వన్యప్రాణుల మధ్య పెరుగుతున్న సంఘర్షణలకు కారణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రజల భద్రతతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు అనుసరించాల్సిన మార్గదర్శకాలు తక్షణ స్పందన వ్యవస్థ వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.



# వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్ఓ

**కొత్తగూడెం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలోని రోమ్పేడు, కొమారారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. రికార్డులు పరిశీలించడం జరిగినది. సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు సకాలంలో వైద్యం అందిలా చూడాలని సూచించడం జరిగినది. అదేవిధంగా ఇల్లందులోని పలు ఆసుపత్రులను, ఆర్ఎంపీ క్లినిక్లను, పల్లె దవాఖానాలను కూడా సందర్శించడం జరిగినది. రికార్డులు పరిశీలించడం జరిగినది. పాల్వంచలో జిల్లాలోని సూపర్వైజర్లతో లెప్రసీ అవగాహన సదస్సులపై సమావేశంను నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులు జనవరి 30 నుంచి 13 ఫిబ్రవరి వరకు అన్ని గ్రామాలలో లెప్రసీపైన అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులకే టికెట్

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి

**కొత్తగూడెం, జనవరి 27 ప్రభాతవార్త**



కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులకే టికెట్ కేటాయింపు జరుగుతుందని.. సర్వే ప్రకారమే సీటు ఇస్తామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, భద్రాద్రి జిల్లా డిసిసి అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న తెలిపారు. మంగళవారం విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ లో 60 డివిజన్లో ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. పార్టీలో పాత, కొత్త కలయికతో బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేందుకు కార్యకర్తలు, నాయకులు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి ఇంటికి తెలియజేయాలని కోరారు. కార్పొరేషన్ ఎన్నికల్లో రెండు సంస్థల నుంచి అభ్యర్థుల ఎంపిక కోసం సర్వే జరుగుతుందని తెలిపారు. ఆ సర్వే ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ లో ఉన్న కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కొత్తగూడెం మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు.

## సమన్వయంతో పని చేసి ప్రగతిని సాధించండి

**అభివృద్ధిలో కామేపల్లి మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలపండి**

**ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేయండి**

**వేసవిలో మంచినీటి పై ప్రత్యేక దృష్టి సారించండి**

**మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్ పిలుపు**

కామేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:




సమన్వయంతో పనిచేసి ప్రగతిని సాధిం చాలని మండల ప్రత్యేక అధికారి ఎంవి మధుసూదన్, ఎంపీడీవో జి.రవీందర్,తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి నూతన సర్పంచులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,పం చాయతీ కార్యదర్శులకు పిలుపునిచ్చారు.మంగళవారం కామేపల్లి రైతు వేదికలో నూతన సర్పంచులు,మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులతోనిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.ప్రభుత్వ పథకాల ను విజయవంతంగా అమలు చేయాలని, అర్హులైన వారందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించాలని, ప్రజలకు మెరుగై న మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.మండలాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేసి జిల్లాలోని ఆదర్శవంతంగా నిలపాలని కోరారు.ప్రజా సమస్యలను గుర్తించి అట్టి సమస్యల పరిష్కారానికై సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామ సీమల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అతి కీలకమైనదని అన్నారు.వేసవి కాలం దృష్ట్యా మంచినీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు జవాబిదారితనంగా ఉండాలని,మండల స్థాయిలో ఎప్పటి సమాచారాన్ని అప్పుడే తెలుసుకునేందుకు గాను సర్పంచులు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు.మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పై సమావేశంలో చర్చించారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షి ంచారు.పలు సూచనలు కూడా చేశారు.ఈ సమావేశంలో ఏవో బి.తారా దేవి, ఎంఈఓ జి.వెంకట్, మిషన్ భగీరథఏఈఈ బండి సతీష్ కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ నారపరాజు దయామణి, డాక్టర్లుఎన్.చందన, శిరీష, పి ఆర్ ఏ ఈ అశోక్,మండల పరిషత్ సూపరిండెంట్ తన్నీ రు నరేందర్,ఏపీఓ అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు,మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు, ఏఈఓపి.వేదిత, మిషన్ భగీరథ వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, సర్పంచులు జాటోత్ జాయ్ లూసీ, అరెం అచ్చమ్మ, ధారావత్ అను రాధ,లాకావత్ సునీత,ఇట్టా శ్రీనివాసరా వు, మాలోత్ కిషన్,గుగులోత్ భాష, భూమిక, భూక్య సైదమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి.లక్ష్మి ్మ,వి.లలితమ్మ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ను తీసుకెళ్లిన దుండగులు

కారేపల్లి జనవరి 27 ప్రభాతవార్త

ఒక రైతు పొలం పనుల కోసం బైకుపై వెళ్లి రహదారి పక్కన మోటార్ సైకిల్ పార్కింగ్ చేసి వెళ్లగా దుండగులు తీసుకెళ్లారు వివరాల్లోకెళ్తేసింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ కృష్ణ తండ్రి పేరు గన్య తన వ్యవసాయ పనుల దృష్ట్యా పొలంలో మంగళవారం వ్యవసాయ పనులు చేస్తూ తన టూ విల్లర్ గ్లామర్ బ్లూ కలర్ బైక్ నెంబర్ టీఎస్ 04 ఎఫ్ ఏ 1431 ను కారేపల్లి నుండి ఇల్లందు వెళ్లే మార్గమధ్యలో తన పొలం సమీపంలో రోడ్డు పక్కన పార్కింగ్ చేశాడు. తన పనులను ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో బైక్ ను చూడగా అక్కడ లేకపోవడంతో తమకు తెలిసిన వారు ఎవరైనా తీసుకువెళ్లార అని అందరికీ సమాచారం ఇవ్వగా ఎవరు తీసుకెళ్లలేదని తెలిపారు.బైక్ ను దొంగలు అపహరించినట్లు తెలుసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## డ్రైనేజీ సమస్యను పరిశీలించిన అధికారులు

**నిధులు సమీకరణ వెంటనే శాశ్వత పరిష్కారం**

ఏన్కూరు, జనవరి 27, ప్రభాత వార్త:



మండల కేంద్రమైన ఏనుకూరులోని ముత్తూట్ ఫైనాన్స్ ఎదురు వీధిలో ని వసిస్తున్న కొన్ని కుటుంబాలు వారు వాడిన నీరు బయటకు వెళ్లేందుకు స రైన మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.వాడిన నీరు నిలిచిపోవడంతో దుర్వాసన రావడమే కా కుండా..అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అక్కడి బజారు వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో విషయం తెలుసుకున్న అధికారులు పిఆర్ ఏఈ సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధారావ త్తు కృష్ణతో పాటు ఇతర అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ పరిశీలించారు.తాత్కాలికంగా నీరు నిలవకుండా ఉండేందుకు చేపట్టాల్సిన చర్యలను వారు పర్యవేక్షి ంచారు.డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు మండల ఏఈ సూర్యనారాయణ తెలిపారు.నిధు లు వచ్చిన వెంటనే శాశ్వత డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడతామని అధికారు లు హామీ ఇచ్చారు.ప్రస్తుతం ఉన్న సమస్యను పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన బజారు వాసులు..తాత్కాలిక చర్యల ద్వారా ఉపశమనం క లుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంజనీరింగ్ శాఖ అధికారులు తా త్కాలిక పరిష్కార చర్యలు తీసుకుంటామని స్థానికులకు స్పష్టం చేశారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు**

కామేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధి క సంఖ్యలో పాల్గొని విజయవంతం చే యాలని యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యద ర్శి జక్కుల వెంకటేశ్వర్లు,పిఆర్టియు మండ ల అధ్యక్షులు పి.రాములు పిలుపునిచ్చా రు.మంగళవారం కామేపల్లి మండలంలోఈ మేరకు ప్రచారం నిర్వహించి ఉపాధ్యా యులను చైతన్యపరిచారు.అనంతరం వారు మాట్లాడుతూ చలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమాన్ని ఇన్ సర్వీస్ ఉ పాధ్యాయులను టెట్ నుండి మినహా యించాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహి స్తున్నట్లు తెలిపారు.ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శాసన మండలి ఎన్ని కలలో ఓటు హక్కు కల్పించాలని,ఇన్కమ్ టాక్స్ స్లాబ్ రేట్లను సవరించాలని తదిత ర డిమాండ్ల పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఆల్ ఇండియా జాక్టో గా ఏర్పడి ఫిబ్రవరి5వ,తేదీన ఛలో ఢిల్లీ మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని తెలిపారు.ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని వారు కోరారు.



## ముచ్చర్ల లో ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ లూసి

కామేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి ఆజీ విక హామీ మిషన్ గ్రామీణ్ పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళ వారం ప్రారంభించారు.పథకం ద్వారా పేదలు,కూలీలకు పని కల్పించి ఆదు కోవడం జరుగుతుందన్నారు.ఈ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రాధాన్యత ప్రకారం పనులను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, కూలీలు, స్థానికులు పాల్గొన్నారు.

### కామేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ ను ఘనంగా సన్మానించిమండల స్థాయి అధికారులు, సర్పంచ్ లు

కామేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:




కామేపల్లి మండల ప్రత్యేక అధికారి ఎం.వి మధుసూదన్ ను మంగళవారంమండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు.ఖమ్మం నగరంలో కనుల పండుగగా నిర్వహించిన 77వ,గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉత్తమ అధికా రిగా అవార్డును స్వీకరించిన శుభ సంద ర్భంగా వారు స్పెషల్ ఆఫీసర్ కు శాలువా కప్పి సత్కరించారు.వారి సేవలను ప్రశం సించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. రవీందర్,తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎం పి ఓ శాస్త్రి, ఏవో బి.తారా దేవి, మండల పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైలవర పు సాంబశివరావు,పి ఆర్ ఏఈ అశోక్, మిషన్ భగీరథ ఏఈఈ బి.సతీష్ కుమార్, సర్పంచులు జాటోత్ జాయ్ లూసీ, దారావత్ నాగమణి, ధరావత్ అనురాధ, లకావత్ సునీత, ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, డాక్టర్లు చందన, శిరీష, ఎంఈఓ జి.వెంకట్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. నాగులు, ఏఈఓ పి.వేదిత, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, మండల పరిషత్, తాసిల్దార్ కార్యాల యం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాయికల్ మండల క్లబ్ కార్యదర్శి గా వాసరి రవి ఏకగ్రీవ ఎన్నిక

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ మండల క్లబ్ కార్యదర్శి గా వాసరి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాయికల్ పట్టణం లోని మండల క్లబ్ కల్యాణ మండపం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి క్లబ్ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శి గా చెరుకు మహేశ్వర శర్మ,కోశాధికారిగా చౌడారపు లక్ష్మి ్మనారాయణ, క్రీడా కార్యదర్శి గా బత్తిని భూమయ్య,సాంస్క ృతిక కార్యదర్శి గా కొత్తపల్లి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా బొంగోని భూమాగౌడ్, సింగని రమేష్,నీరటి శ్రీనివాస్, బాపురపు నర్స య్య,కొత్తపల్లి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇట్టి ఎన్నికల్లో కమిటీ కన్వీనర్, క్లబ్ ఫౌండర్ మోర హన్మాండ్లు, మాజీ కార్యదర్శి రుక్కుక్లబ్ సీనియర్ నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, గోపి రాజారెడ్డి,ఎద్దండి భూమారెడ్డి, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల సదాశివా రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, లక్ష్మి ్మనారాయణ,సాయిరెడ్డి, లింగారెడ్డి,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.వివిధ గ్రామాల క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.